## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు శుభాకాంక్షలు



స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలుపుతున్న చేవెళ్లకు చెందని వివిధ పార్టీల నాయకులు

**చేవెళ్ల,డిసెంబర్ 19 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్‌ను నగరంలోని ఆయన నివాసంలో చేవెళ్లకు చెందిన వివిధ పార్టీల నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిసి వారిలో నత్తి కృష్ణారెడ్డి, శ్రీనివాస్, ఆనంద్, మల్లేష్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మల్లేష్, గిరిబాబు తదితరులున్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

# బస్సుల కోసం రోడ్డెక్కిన విద్యార్థులు

### -హైద్రాబాద్-బీజాపూర్ హైవేపై విద్యార్థుల ధర్నా



బస్సుల కోసం రోడ్డుపై ధర్నా చేస్తున్న విద్యార్థులు

**కొడంగల్,డిసెంబర్ 19ప్రభాతవార్త**

పాఠశాల సమయానుకూలంగా బస్సులు నడుపాలంటూ హైద్రాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి(163)నీటూర్ స్టేజీపై విద్యార్థులు రోడెక్కి ధర్నా చేపట్టారు.వివరాల్లోకి వెళితే..కొడంగల్,దౌల్తాబాద్ మండలాల పరిధిలోని నీటూర్,నర్సాపూర్, చిన్ననందిగామ,నందారం,కొడీడ్ తదితర గ్రామాల నుంచి విద్యను అభ్యసించేందుకు ప్రతి నిత్యం వందలాది విద్యార్థులు కొడంగల్,దౌల్తాబాద్ మండలాల పరిధిలోని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తుంటారు.ఈక్రమంలో పాఠశాల సమయాలకు ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో తమ విద్యకు తీవ్ర అటంకం ఏర్పడు విద్యలో నష్టపోతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.పాఠశాల సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడుపాలని పలుమార్లు ఆర్టీసీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళినా ఎలాంటి ఫలితం లేదని విద్యార్థులు వాపోయారు.బస్సులు సకాలంలో రాకపోవడంతో పాఠశాలకు వెళ్ళలేక చదువులకు తీవ్ర అటంకం ఏర్పడుతుందని విద్యార్థులు పేర్కొన్నారు.మరో మూడు నెలల్లో వార్శిక పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో సమయానికి బస్సులు రాకపోవడంతో విద్యకు దూరమైయ్యే అవకాశాలు నెలకొన్నాయని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తు హైద్రాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి(163)పై బైఠాయించి ఆందోళన చేపట్టడంతో రోడ్డుపై వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోవడంతో రవాణా వ్యవస్థ స్థంబించింది.రోడ్డుపై విద్యార్థుల ధర్నా విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని ధర్నా విరమించాలని కోరినా ఫలితం లేకపోయింది.పాఠశాల సమయానికి బస్సులు వేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చేవరకు ధర్నా విరమించేది లేదని స్పష్టం చేయడంతో పోలీసులు ఆర్టీసీ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు.ఆర్టీసీ అధికారులు హామీ ఇవ్వడంతోవిద్యార్థులు ధర్నాను విరమించారు.కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

# వైద్యాధికారులు,సిబ్బంది సమయపాలన పాటించాలి



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో వైద్య,ఆరోగ్యశాఖ పనితీరుపై జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్, పాల్గొన్న డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాధస్వామి,పాల్గొన్న వైద్యాధికారులు, తదితరులు

**-ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలి**
**-ఆరోగ్య సేవలు అందించాలి**
**-మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్**
**-పాల్గొన్న డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాధస్వామి**
**-ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు,సిబ్బంది విధులు బాధ్యతాయుతంగా నిర్వహించాలి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబరు 19, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది సమయపాలన ఖచ్చితంగ పాటించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో వైద్య,ఆరోగ్యశాఖ పనితీరుపై డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాధస్వామితో కలిసి సమీక్షా సమావేశంను వైద్యాధికారులతో కలెక్టర్ నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగ ఉన్న వివిధ స్థాయిల ఆరోగ్యకేంద్రాల, బస్తీ దావాఖానాల, పల్లె దావాఖానాల,పిహెచ్‌సిల అర్బన్ హెల్త్ సెంటర్ల, అంగన్‌వాడి కేంద్రాల పలు అంశాలపై కలెక్టర్ డిఎంఅండ్‌హెచ్‌ఓను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ వైద్యాధికారులు, సిబ్బంది ఖచ్చితంగ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆరోగ్యపరమైన సేవలు అందించాలని స్పష్టం చేశారు. రోగులు ఆరోగ్యపరమైన సమస్యలతో ఆసుపత్రులకు వస్తారని సరైన వైద్యం అందించాలన్నారు. కింది స్థాయి సిబ్బంది కూడ క్షేత్రస్థాయిలో పర్యటించి రోగుల పరిస్థితిని అడిగి తెలుసుకోవాలని, సందర్శించి పరిశీలించాలన్నారు. రోగుల నుంచి ఫిర్యాదులు రాకుండ చూసుకోవాలని ఆయన సూచించారు. ఫిర్యాదులు వస్తే వైద్యాధికారులు, సిబ్బంది బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. హాస్పిటల్స్‌లో డాక్టర్లు, సిబ్బంది, ఖాళీ పోస్టులు ఇతర సమస్యలను వివరంగ అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలని వైద్యాధికారులకు కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఎఎన్ఎంలు వారు అందించే సేవలతో పాటు 108, ఆశవర్కర్లు మెరుగైన వైద్యం అందించి పేద ప్రజలకు పూర్తి స్థాయిలో మంచి వైద్యం అందించాలని అన్నారు. ప్రోగ్రామ్ ఆఫీసర్లు కూడ బస్తీ దావాఖానాలను సందర్శించి బాధ్యతలు తీసుకుని వారి పనితీరును సమీక్షించాలన్నారు. డయాగ్నస్టోక్ సెంటర్లు సంబంధించి కేంద్రాల గురించి కలెక్టర్ గౌతమ్ అడిగి తెలుసుకున్నారు. జిల్లా వ్యాప్తంగ నార్మల్ డెలివరీలను ప్రోత్సహించాలని అన్నారు. ప్రస్తుతం కన్నా ఎక్కువగా నార్మల్ డెలివరీలు జరిగేలా వైద్యులు చూడాలని అన్నారు. జిల్లాలో 108అంబులెన్స్ సంఖ్య వాటి గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు ఆరోగ్యసేవలు అందించటంలో వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే ప్రజలు ఇబ్బందులు పడుతారని, పరిష్కరించే దిశగ ఉండి అప్రమత్తంగ ఉండాలని వారికి కలెక్టర్ సూచించారు. ఈ విషయంపై ఇక ముందు ప్రతి వారం వైద్య,ఆరోగ్య శాఖపై సమీక్ష నిర్వహిస్తామన్నారు. విధులు బాధ్యతాయుతంగ నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకరావాలని కలెక్టర్ గౌతమ్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రఘునాధస్వామి,వైద్యాధికారులు,వైద్యులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కుల పంపిణీ



శామీర్‌పేట ఎంపిడిఓ కార్యాలయంలో కల్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు,తదితరులు

**శామీర్‌పేట, డిసెంబరు 19, ప్రభాతవార్త**

కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను లబ్దిదారులకు మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి, జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డిలు పాల్గొని పంపిణీ చేశారు. మంగళవారం శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కులను శామీర్‌పేట మండలంలోని వివిధ గ్రామాల లబ్దిదారులకు,తూంకుంట మున్సిపాల్టీలోని వివిధ గ్రామాల లబ్దిదారులకు కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను వారు విచ్చేసి చెక్కులను పంపిణీ చేశారు. మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి, జడ్పీ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలను ఆదుకోవటానికి ఆర్థిక ఇబ్బందులు పడకుండ ఉండటానికి ఆడబిడ్డ వివాహానికి ప్రభుత్వం అండగ ఉండి ఆర్థికంగ ఆదుకుంటుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేదలు బిడ్డ వివాహాలకు అప్పులు చేయకుండ ఉండటానికి ప్రభుత్వం చేయూతగ కల్యాణలక్ష్మి,షాదిముబారక్ కింది రూ.లక్షా116 రూపాయలు ఆర్థికంగ సహాయంగ చెక్కులను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, వైస్ఎంపిపి సుజాత, తహసీల్దార్ సత్యనారాయణ, కౌన్సిలర్లు కె.సురేశ్, బి.రాజుయాదవ్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, పలువురు ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### -జెడ్పీచైర్‌పర్సన్ అనితాహరినాథ్‌రెడ్డి

**కందుకూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** కందుకూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధి బాలికల పాఠశాలను జిల్లా పరిషత్ చేర్పర్సన్ డా అనితాహరినాద్‌రెడ్డి మంగళవారం జెడ్పిటిసి బొక్క జంగారెడ్డితో కలిసి అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందించే భోజనం నాన్యతను కిచెన్‌లోకి వెళ్లి పరిస్తితులను సామగ్రిని, అయా పదార్థాలను పరిశీలించారు. అనంతరం రోజువారి మెను రికార్డులను విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించి విధ్యార్థులతో అయా అంశాలపైన మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చేర్పర్సన్ డా అనితాహరినాద్‌రెడ్డి మాట్లాడుతు వసతిగృహలలో వాతారణం ఇంటి వాతవరణం తలపించేదిగా ఉండాలని ఈ సమయంలో విద్యార్థులకు తమ స్వంత ఇంటిలా పీల్అయ్యేలా ఉండాలని సిబ్బంది తమ కుటుంబ సభ్యులుగా కనిపించాలని దానిద్వారానే వారు మంచి వాతావరణంలో బాగా చదువుకునే అవకాశాలు ఉంటాయన్నారు. మంచి పలితాలు లబిస్తే దాని ద్వారా ప్రభుత్వాలు అశించిన లక్ష్యాలు నెరవేరుతాయని పేర్కోన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు గణిత శాస్త్రంలో వెనుబడి ఉన్నట్లు గుర్తించి ఈవిషయంలో ప్రతేక చర్యలు తీసుకోవాలని అ సబ్జెక్ట్‌లో పట్టు సాదించేలా చూడాలని ఆదేశించారు. ఉపాద్యాయులు సమయానికి తరగతులకు వెల్లాలని విద్యా సంవ్సరం చివరిదశకు వచ్చామని పదవతరగతి పరీక్షలకు సమయం దగ్గరపడిందని రివిజన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకట్రాములు, ఎఎంసి చేర్మెన్ ఎస్ సురేందర్‌రెడ్డి, పిఎసిఎస్ చేర్మెన్ డి చంద్రశేఖర్, పాఠశాల సిబ్బందితోపాటు బిఆర్ఎస్ నాయకులు సామ ప్రకాష్‌రెడ్డి, సదనంద్, వెంకటేష్, కార్తీక్, కాకి దశరత, అనంద్, ప్రవీన్, పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న జెడ్పిచైర్‌పర్సన్ అనితారెడ్డి

# అభివృద్ధి పనుల కోసం అందరికీ సహకరిస్తా

### - షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.

**కొందుర్గు, డిసెంబర్ 19, (ప్రభాతవార్త) :** గ్రామాల అభివృద్ధి పనుల కోసం అందుబాటులో ఉండి అందరికీ సహయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హామీ ఇచ్చారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ మీటింగ్ హాల్‌లో వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ప్రజాసేవా చేసేందుకు ప్రజలు నన్ను శాసన సభ్యునిగా ఎన్నుకున్నారని, అందుకు వారందరికి నరపత్యేక ధన్యవాదాలు అని అన్నారు. తాను అధికార పార్టీ ఎమ్మెల్యేనని అనుకోకుండా పార్టీలకతీతంగా అందరికీ పనులు చేసిపెట్టడానికి అందుబాటులో ఉంటానని అన్నారు. గ్రామాలలో ఎన్నికలప్పుడు ఆంశాలను మనస్సులో నుంచి తీసివేసి ఎలాంటి వివాదాలకు పోకుండా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన ప్రజాప్రతినిధులను కోరారు. పెండింగ్‌లో ఉన్న సర్పంచులకు బిల్లులను ఇప్పించేందుకు సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. పత్తి, వరి పండించిన రైతుల పేర్లు ఆన్‌లైన్‌లో లేకుంటే వారు అమ్ముకునేందుకు ధృవపత్రం ఇవ్వాలని వ్యవసాయాధికారి మధుసూదన్‌కు సూచించారు. వారానికి రెండు గ్రామాల చొప్పున రెవెన్యూ సమస్యలను పరిష్కారించాలని తహసీల్దార్ రమేష్‌కుమార్‌ను ఆదేశించారు. పాఠశాలలకు సంబంధించి పూర్తి వివరాలను ఇవ్వాలని ఎంఈఓ కృష్ణారెడ్డిని కోరారు. మండలంలో నూతనంగా నిర్మించాల్సిన వంతెనలకు సంబంధించి ఎస్టిమేషన్ వేసి సిద్ధంగా ఉండాలని ఏఈ దయాకర్‌ను ఆదేశించారు. అర్హులందరికీ అభయహస్తం డబ్బులు వచ్చేలా చూడాలని ఏపీఎం జయమాలినికి ఎమ్మెల్యే సూచించారు. ప్రజాప్రతినిధులకు ప్రజల నుంచి ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి తమ విధులను నిర్వర్తించి ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని ఆయన అధికారులను కోరారు. ఎమ్మెల్యేకు ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు శాలువాలతో సన్మానం చేశారు. అనంతరం కొందుర్గు గ్రామ సర్పంచి ఆదిలక్ష్మీ మాట్లాడుతూ... పెద్ద గ్రామ పంచాయతీ అయిన కొందుర్గుకు ఒక గ్రామ కార్యదర్శిని నియమించాలని ఆమె సభ దృష్టికి తీసుకువచ్చింది. ఈ సమావేశంలో జడ్పీటీసీ రాగమ్మ, ఎంపీడీఓ ఆంజనేయులు, తహసీల్దార్ రమేష్ కుమార్, కోఆప్షన్ మెంబర్ ఫయ్యూమోద్దీన్, సింగిల్ విండో ఛైర్మన్ దామోదర్‌రెడ్డి, ఎంపిటీలు, సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన సదర్ ఉత్సవాల సంబరాలు



సదర్ ఉత్సవాల్లో విన్యాసాలు చేస్తున్న దున్న

**కొడంగల్,డిసెంబర్ 19ప్రభాతవార్త**

కురుమ యాదవులు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సదర్ ఉత్సవ సంబరాలు అంబరాన్నంటాయి.మంగళవారం రాత్రి యాదవ మహసభ అద్వర్యంలో కొడంగల్‌లో సదర్ ఉత్సవాలను మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి ప్రారంభించారు.ఉత్సవాలకు ముందు స్దానిక గాడిభాయి శివాలయంలో యాదవ సంఘం నాయకులు డాక్టర్ రవీంద్రయాదవ్, ఆర్.మోహన్‌రావు, కృష్ణ యాదవ్,శ్రీనివాస్‌యాదవ్, నర్సింహయాదవ్,గోటిక శ్రీనివాస్‌యాదవ్, రమేష్ యాదవ్,వినోద్‌యాదవ్,అనిల్‌యాదవ్ తదితరులు పూజలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంబించారు.ఉత్సవాలకు హైద్రాబాద్ నుంచి 5 దున్నలను తీసుకువచ్చారు.శ్రీగాడిభాయి శివాలయం నుంచి దున్నలతో ప్రారంభమైన ర్యాలీ స్దానిక అంబేద్కర్ చౌరస్తా వరకు ప్రధాన రహదారుల గుండా కొనసాగింది.అంబేద్కర్ చౌరస్తాలో దున్నలతో అలైబలై కార్యక్రమాలతో పాటు సాంస్రృతిక ఆటాపాటలతో ఘనంగా కొనసాగాయి.సదర్ ఉత్సవాల్లో పట్టణ ప్రజలతో పాటు బొంరాస్‌పేట్,దౌల్తాబాద్,కోస్గీ,మద్దూర్ తదితర ప్రాంతాల నుంచి యాదవ సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఈ సందర్భంగా కొడంగల్ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్,మున్సిపల్ చెర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి,రావులపల్లి సర్పంచ్ రమేష్‌రెడ్డిలు మాట్లాడుతు గొల్ల కురుమలు ప్రతిష్టాత్మకంగా సదర్ ఉఏత్సవాలను జరుపుకోవడం హర్షణీయమన్నారు. కురుమ,యాదవలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారానికి కృషిచేస్తామన్నారు.సంఘం నాయకులు మాట్లాడుతు యాదవులు ప్రతి సంవత్సరం సదర్ ఉత్సవాల్లో భాగంగా జరుపుకునే కార్యక్రమాన్ని కొడంగల్‌లో నిర్వహించడం జరుగుతుందన్నారు.సదర్ ఉత్సవాలు రోబోయే రోజుల్లో అన్ని ప్రాంతాల్లో విస్తరిస్తు యాదవ సంఘాలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు.ప్రభుత్వం యాదవుల సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.రాష్ట్ర రాజధాని హైద్రాబాద్ నుంచి ఇతర ప్రాంతాలకు విస్తరిస్తు యాదవ సంఘం విశిష్టతను తెలియపరిచేందుకు సంఘం తరపున కృషి చేస్తామన్నారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సదర్ ఉత్సవాల్లో పాల్గొన్న యాదవ్ సంఘం నాయకులు

# జిల్లాలో కొత్త పరిశ్రమల ఏర్పాటుకు అర్హులైన వారికి అనుమతులు

### -మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబరు 19, ప్రభాతవార్త** జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అర్హులైన వారికి సకాలంలో అనుమతులు ఇవ్వటం జరుగుతుందని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో పరిశ్రమలకు సంబంధించి కలెక్టర్ అధ్యక్షతన జిల్లా టిఎస్-ఐపాస్ జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమీక్షా సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ జిల్లాను పారిశ్రామిక అభివృద్ధిలో మేడ్చల్ జిల్లా ముందంజలో ఉండేలా సంబంధిత అధికారులు చూడాలన్నారు. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి అధికారులు పూర్తి స్థాయిలో సహకరించి టిఎస్-ఐపాస్, టీ ప్రైడ్ కింద అర్హులైన పరిశ్రమలకు ఏ మాత్రం ఆలస్యం చేయకుండ అనుమతులు అందించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఎంతో అనుకూలంగ ఉందని, దీని వల్ల పెట్టుబడులు పెట్టి పరిశ్రమలను స్థాపించేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తుంటారని, వారికి అన్ని రకాల అర్హతలు ఉంటే త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ రవీందర్‌కు సూచించారు.పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులను పరిశీలించి అన్ని రకాలుగ అనుకూలంగ ఉంటే వెంటనే అనుమతులు ఇవ్వాలన్నారు. జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ 14 ఎస్సీ పారిశ్రామిక వేత్తలకు రూ.38,72,528, 15మంది ఎస్టీ పారిశ్రామికవేత్తలకు రూ.46,13,992, ఇద్దరు జనరల్ పారిశ్రామికవేత్తలకు రూ.3,54,359 పెట్టుబడి రాయితీ కింద మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ గౌతమ్ తెలిపారు. అదే విధంగ జిల్లాలో 5పరిశ్రమలకు ముడి సరుకులు అందులో 3బొగ్గు, 2ఆల్కహాల్ మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ రవీందర్, పలువురు సంబంధిత శాఖల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



.మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్,పాల్గొన్న సంబంధిత అధికారులు

# చెరువు బఫర్‌జోన్‌లో నిర్మాణాలు చేయకూడదు: ఏఇ

**ఘట్‌కేసర్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** చెరువు పరిసరాల్లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ ఏఇ పరమేశ్ స్పష్టం చేశారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని నాడెంచెరువు పరిసరాల్లో జరుగుతున్న నిర్మాణాలను ఆయన పరిశీలించారు. సర్వేనంబర్లు 810, 813, 814 లలో చెరువు బఫర్‌జోన్ పరిధిలో నిర్మాణాలు చేస్తున్నారని పట్టా దారులు ఫిర్యాదు చేయడంతో ఏఇ చేరుకొని పరిశీలించారు. చెరువు పరిసరాల్లో నిబంధన లకు విరుద్ధంగా బహుళ అంతస్థుల భవనాలను చేయడం నిషేధం అని ఎన్ఓసీ పొంది కట్టడాలు చేసుకోవాలని సూచించారు. నిర్మాణాలపై పంచాయతీ కార్యదర్శి లింగారెడ్డికి సమాచారం ఇవ్వడంతో ఆయన సిబ్బందితో వచ్చి నిర్మాణాలను ఏఇతో కలిసి పరిశీలించి చర్చించారు. గ్రామపంచాయతీ నుంచి అనుమతి పొందినా ఇరిగేషన్ ఎన్ఓసీ తప్పకుండా ఉండాలని ఏఇ స్పష్టం చేశారు. బఫర్ జోన్ పరిధిలోకి వచ్చే నిర్మాణాలపై రెవెన్యూ అధికా రులకు తెలియజేసి గ్రామపంచాయతీ నుంచి నోటీసులు జారీ చేసి కూల్చివేయిస్తామని ఆయ న పేర్కొన్నారు. ఈసందర్భంగా చెరువు పట్టాదారులు, నిర్మాణదారులకు మధ్య కొద్దిసేపు వాగ్వివాదం చోటుచేసుకుంది. పట్టాదారులు తమ భూమి ఉ ంటే సర్వే చేయించుకొని హద్దులు ఏర్పాటు చేసుకుంటే సమస్య ఉండదని ఎంపిటిసి నిరుడి రామారావు సూచించారు.



వెంకటాపూర్ నాడెంచెరువు వద్ద నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఇరిగేషన్ ఏఇ పరమేశ్

## కొత్తూర్ మండలంలో పర్యటించిన విష్ణువర్దన్‌రెడ్డి



మాట్లాడుతున్న పాలమూర్ విష్ణువర్దన్‌రెడ్డి

**కొత్తూర్, డిసెంబర్ 19, ప్రభాతవార్త :** ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి షాద్‌నగర్ నియోజకవర్గంలో తనకంటూ ముద్ర వేసుకుని షాద్‌నగర్ నియోజకవర్గంలో ఇండిపెండెంట్ ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిన తనకంటూ 30వేలకు పైగా ఓట్లు తెచ్చుకున్నారు. దీన్ని బట్టి ఆయన ప్రజలకు ఎంత సేవ చేశాడో అర్థం చేసుకోవచ్చు తదనంతరం తన అభిమానులు ఎవరు కూడా నిరాశ చెందకూడదని షాద్‌నగర్ నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి పర్యటన ప్రారంభించారు. అందులో భాగంగా మంగళవారం కొత్తూర్ మండలంలోని వైఎం తాండ, సిద్దాపూర్, ఎస్‌బిపల్లి, కోడిచర్ల, పెంజర్ల, ఇమ్ముల్‌నర్వ, రంగాపూర్, మేకగూడ తదితర గ్రామాల్లో పాలమూర్ విష్ణువర్దన్‌రెడ్డి పర్యటించి కార్యకర్తలతో ఉండాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు నన్ను ఎంతో ఆదరించారన్నారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజం కాబట్టి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇస్నాతి, శ్రీనివాస్, లష్కర్‌నాయక్, మోహన్‌సింగ్, చేగూ సుధాకర్, యాదయ్య, జగన్‌రెడ్డి, రాఘవేందర్, ఆశోక్‌రెడ్డి, విష్ణువర్దన్‌రెడ్డి, పాపిరెడ్డి, మల్లారెడ్డి, శివ, చంద్రశేఖర్‌రెడ్డి ఉన్నారు.

## ఎన్నికల వేళ కెసిఆర్ సభలో పుస్తెలు పోగొట్టుకున్న మహిళ

**- ఆ మహిళకు బంగారు పుస్తెలు అందజేసిన ఎమ్మెల్యే**



మహిళకు కొత్త పుస్తేలను అందజేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్, తదితరులు.

**షాద్‌నగర్, డిసెంబర్ 19, (ప్రభాతవార్త) :** ఎన్నికల ప్రచారంలో భాగంగా షాద్‌నగర్‌లో గత నెల 27న అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభ ఏర్పాటు చేయడంతో ఆ సభకు ఫరూఖ్‌నగర్ మండల చటాన్‌పల్లి గ్రామానికి చెందిన దళిత మహిళ మంజుల వెళ్లి పుస్తేలు పోగొట్టుకోవడం జరిగింది. అనంతరం ఈ విషయం స్థానిక కాంగ్రెస్ నాయకులు కొందరు ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ దృష్టికి తీసుకురావడంతో చలించిన ఆయన మంగళవారం కొత్త పుస్తెలను తయారు చేయించి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆ మహిళకు అందజేశారు. ఈ సందర్భంగా మహిళ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు, స్థానిక కాంగ్రెస్‌పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యేను కలిసిన పిఆర్‌టియు ఉపాధ్యాయులు



ఎమ్మెల్యేను కలిసిన పిఆర్‌టియు ఉపాధ్యాయులు

**దోమ. డిసెంబర్ 19 ప్రభాతవార్త :** ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను పర్కిరింపజేయుటకు ప్రభుత్వంతో చర్చించి తగు చర్యలు తీసుకోవాలని పిఆర్‌టియు దోమ మండల అధ్యక్షులు కేశవులు, కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పర్గి ఎమ్మెల్యే తమన్నగారి రాంమోహన్‌రెడ్డి క్యాంపు కార్యాలయములో కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల గురించి మాట్లాడినపర్గి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపినట్లు పేర్కొన్నారు. సత్వరమే సిపిఎస్ విదానాన్ని రద్దు పరచి ఓపిఎస్ విధానాన్ని అమలు పరచేవిదంగా కృషి చేయాలని కోరారు. 317 జివో ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులఅపీల్స్‌ను పరిశీలించాలని తెలిపారు. పిఆర్‌సి అమలు చేయడంతో పాటు, ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న మూడుడిఏలను వెంటనే విడుదలకు కృసి చేయాలని దోమ మండల శాఖ తరపున కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పిఆర్‌టియు కార్యదర్శి అమర్నాథ్, రాష్ట్ర బాద్యులు గోపాల్. పురందాస్, కృష్ణయ్య, దోమ మండల విద్యాధికారి హరిశ్చందర్, గెజిటెడ్ ఉపాధ్యాయులు వెంకట్, లాల్య, జిల్లా బాద్యులు వేణుగోపాల్, ప్రకాష్, వెంకటయ్య, నీలిసింగ్, బీమ్యా, రాములు, చంద్రశేఖర్‌రెడ్డి, వీరప్ప, సాయిలమ్మ, లాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రుద్రారంలో పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

**-2 కార్లు, రూ.60వేల నగదు, 6 సెల్‌ఫోన్‌ల స్వాధీనం**

**-పేకాట అడుతున్న 6 గురు వ్యక్తులపై కేసు నమోదు**





పేకాటలో పట్టుబడిన వ్యక్తులు

**కొడంగల్, డిసెంబర్ 19ప్రభాతవార్త**

మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో రహస్యంగా కొనసాగుతున్న పేకాట స్దావరంపై పోలీసులు ఆకస్మిక దాడులు జరిపారు. దాడుల్లో 2 కార్లు, రూ.60వేల నగదుతో పాటు 6 సెల్‌ఫోన్‌లను స్వాదీనం చేసుకున్న పోలీసులు 6 గురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. హెచ్‌కానిస్టేబుల్ శివరాములు గౌడ్ కథనం మేరకు...మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో సోమవారం రాత్రి నమ్మదగిన సమాచారం మేరకు పేకాల స్దావరంపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా 6 గురు వ్యక్తులు గ్రామ సమీపంలో రహస్యంగా పేకాట ఆడుతుండగా వారిని పట్టుకోవడం జరిగిందన్నారు. పట్టుకున్న వారి నుంచి రూ.60వేలు, 6 సెల్‌ఫోన్‌లు, రెండు కార్లు స్వాదీనం చేసుకోవడం జరిగిందన్నారు. పేకాట అడుతు పట్టుబడిన వారిపై సీఐ రాములు ఆదేశానుసారం కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టెబుల్ శివరాములుగౌడ్ తెలిపారు. కొడంగల్ పరిసర ప్రాంతాల్లో ఇకపై ఎవరైనా పేకాట అడినా గంజాయి, ఇతర మానవ ఆరోగ్యానికి హానికరం చేసే నిషేదిత మత్తు పదార్థాలు అమ్మినా సేకరించినా, ప్రోత్సహించినా వారిపై ఒకముందు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్‌కానిస్టేబుల్ తెలిపారు.

# జాతీయరహదారి సమస్యల పరిష్కారానికి స్థల పరిశీలన

**-కేంద్ర మంత్రి గడ్కరీ స్పందనపై ఎంపిపి హర్షం**



ఘట్‌కేసర్ బైపాస్ రహదారి సర్వీస్ రోడ్‌లో ఆర్‌యూబికి స్థల పరిశీలన చేస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, ఎన్‌హెచ్ ఉపమేనేజర్ నవకాంత్

**ఘట్‌కేసర్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలంలో జాతీయ రహదారి గుండా నెలకొన్న సమస్యలపై ఎన్‌హెచ్ అధికారులు స్పందించి స్థల పరిశీలన చేశారు. ఘట్‌కేసర్ మైసమ్మగుట్ట కాలనీ రోడ్డు, అన్నోజీగూడ ఎన్‌టిపిసి చౌరస్తాలో, అంకుశాపూర్ రోడ్ వద్ద అండర్‌పాస్‌ల నిర్మాణం, అవుషాపూర్ వంతెన వద్ద సమస్యను పరిష్కరించాలని, ఘట్‌కేసర్ వరకు ఎంఎంటిఎస్ రైలు నడపాలని ఘట్‌కేసర్ ఎంపిపి ఇటీవల డిల్లీ వెళ్లి రాజ్యసభ సభ్యులు డాక్టర్ కోవ లక్ష్మణ్‌ను కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఎంపీ లక్ష్మణ్ కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గట్కరీ, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌లను కలిసి ఎంపిపి ఇచ్చిన వినతులపై చర్చించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈమేరకు కేంద్ర మంత్రి గడ్కరీ ఆదేశాలతో జాతీయరహదారుల అధికారులు స్పందించి తగిన చర్యలకు ప్రతిపాదనలను తీసుకున్నారు. ఎంపిపి సుదర్శన్‌రెడ్డిని కలిసిన జాతీయ రహదారి (163) డిప్యూటీ మేనేజర్ నవకాంత్ అవసరమైన చోట్ల స్థల పరిశీలన చేశారు. హైవేపై ప్రతి పాదిత చౌరస్తాలో వియూపిలు నిర్మించేందుకు తవ్వరలో పనులు ప్రారంభిసామని తెలిపారు. ఈసందర్భంగా తన వినతిపై స్పందించిన కేంద్రమంత్రి గడ్కరీ, ఎంపి లక్ష్మణ్‌లకు ఎంపిపి సుదర్శన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

# మూతపడ్డ ఐడిపిఎల్‌లో కంపెనీ స్థలంలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**-సిఎం రేవంత్‌రెడ్డి ఆదుకోవాలి**

**-జిల్లా కాంగ్రెస్ నాయకులు బాల్‌రాజ్‌గౌడ్**

**శామీర్‌పేట, డిసెంబరు 19, ప్రభాతవార్త**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి నగరంలో మూతపడి ఏళ్లు గడుస్తూ ఉన్న ఐడిపిఎల్ కంపెనీ ఖాళీగ ఉన్న భూములను ఓ సారి పరిశీలించాలని అధికారులతో చర్చకు తీసుకరావటం జరిగిందని, ఐడిపిఎల్‌లో ఉద్యోగం చేసిన వారికి కంపెనీ ఖాళీస్థలాల్లో ఇళ్లస్థలాలు ఇవ్వాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు, మాజీ ఉద్యోగి జి.బాల్‌రాజ్‌గౌడ్ కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఐడిపిఎల్ కంపెనీలో మెడిసిన్ మందులు తయారు జరిగేవని, కేంద్ర ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోక కంపెనీని బంద్ (మూతవేయటం) చేయటం జరిగిందని అన్నారు. ఏళ్ల తరబడిగా ఐడిపిఎల్‌లో ఉద్యోగం చేసి ఆ కంపెనీ మూత పడటంతో ఎలాంటి బెనిఫిట్స్ ఇవ్వకుండ తక్కువ పేమెంట్‌తో ఉద్యోగులను తీసివేసి కంపెనీని మూత వేయటం జరిగిందన్నారు. ఐడిపిఎల్ కంపెనీ సుమారు 800ఎకరాల వరకు భూమి ఉంటుందని, ఐడిపిఎల్‌లో ఉద్యోగం చేసిన వారికి కనీసం 50నుంచి 100గజాల ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరటం జరుగుతుందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉండి ఐడిపిఎల్ ఉద్యోగులను ఆదుకోవాలని కోరినా స్పందన లేకుండ పోయిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినందున ఇకనైనా వందలాది ఎకరాల భూమి ఖాళీగ ఉన్నందున కొంత వరకు భూమిని అందులో పనిచేసిన ఉద్యోగులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని సిఎం రేవంత్‌రెడ్డిని జిల్లా కాంగ్రెస్ నాయకులు, ఐడిపిఎల్ మాజీ ఉద్యోగి జి.బాల్‌రాజ్‌గౌడ్ కోరారు.

# ప్లాస్టిక్ ప్రత్యామ్నాయంగా సంచులను వినియోగించాలి

**-తడి, పొడి చెత్తలను వేరుచేయాలి : సంగీత**





ఎన్‌ఎఫ్‌సీనగర్‌లో సంచులను పంపిణీ చేస్తున్న కౌన్సిలర్లు సంగీత ప్రభాకర్‌రెడ్డి

**ఘట్‌కేసర్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** చెత్తను వేరుచేసి అందించడం ద్వారా ఉపయోగం ఉంటుందని ఘట్‌కేసర్ మున్సిపల్ 3వ వార్డు కౌన్సిలర్ బొక్క సంగీతా ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ 3వ వార్డులోని కాలనీల్లో ప్రజలకు మంగళవారం ఐటిసి వావ్ సంస్థ ఆధ్వర్యంలో సంచులను పంపిణీ చేశారు. సంస్థ ప్రతినిధులు రాకేశ్, రామకృష్ణ, అనురాధలు స్థానికులకు మన ఇంట్లోనే చెత్తను వేరు చేద్దాం అంటూ వ్యర్థాలను వేరుచేసే పద్ధతులను వివరించారు. తడిచెత్త, పొడిచెత్త, హానికారకచెత్తలను వేరు చేసి చెత్త సేకరించే ఆటోలో వేయడం ద్వారా కలిగే సానుకూల ప్రభావాలు, ఉపయోగాలపై ముద్రించిన కరపత్రా లను పంపిణీ చేశారు. ప్లాస్టిక్ సంచుల వాడకాన్ని తగ్గించి బట్ట, జూట్ సంచులను వినియోగించాలని కౌన్సిలర్ సంగీత సూచించారు. ఈకార్య క్రమంలో కౌన్సిలర్లు కడుపొల్ల మల్లేశ్, కుతాడి రవీందర్, మాజీ సర్పంచ్ మెడబోయిన వెంకటేశ్, మాజీ వార్డుసభ్యులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, మా మిండ్ల ముత్యాలుయాదవ్, ఎండి.రహిముద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘణాపూర్‌లో అభివృద్ధి పనులకు తీర్మానాల ఆమోదం





ఘణాపూర్ గ్రామపంచాయతీ సాధారణ సమావేశంలో పాల్గొన్న సర్పంచ్ గోపాల్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులు

**ఘట్‌కేసర్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** ఘణాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు తీర్మాణాలు చేసినట్లు సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్ గ్రామపంచాయతీ సాధారణ సమావేశంలో మంగళవారం సర్పంచ్ గోపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఘణాపూర్, పవర్‌గ్రిడ్, ఫకీర్‌టెక్యా, లింగాపూర్ గ్రామాల్లో సిమెంట్‌రోడ్లు, భూగర్భడ్రైనేజీ నిర్మాణం, లింగాపూర్, ఫకీర్‌టెక్యాలలో వైకుంఠధామాల అభివృద్ధి, ఘణాపూర్‌లో కమ్యూనిటీ హాలు అవసరమైన చోట్ల డ్రైనేజీ పనులు చేపట్టేందుకు పాలకవర్గం తీర్మాణాలు ఆమోదించిందని తెలిపారు. గ్రామపంచాయతీ, ప్రభుత్వం, దాతల ద్వారా అందించే నిధులతో అభివృద్ధి పనులు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. పంచాయతీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు పాలకవర్గం కృషి చేస్తుందన్నారు. ఈసమావేశంలో గ్రామకార్యదర్శి సునీత, ఎంపిటిసి గట్టగల్ల రవి, ఉపసర్పంచ్ వేముల పరమేశ్‌గౌడ్, వార్డుసభ్యులు వేముల శోభ, వేముల పద్మ, మందుల మయూరి, గుగులోత్ కాంతమ్మ, వేముల హేమంత్‌గౌడ్, వర్య పవన్‌నాయక్, కోఆప్షన్‌సభ్యులు పైళ్ల లత, నానావత్ సురేశ్‌నాయక్, పాల్గొన్నారు.

## మంత్రులను కలిసిన టిపిసిసి రాష్ట్ర నాయకులు

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 19, ప్రభాతవార్త :** రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహాను హైదారాబాద్‌లో మంగళవారం మాజీ ఎంపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వి.హెచ్.హన్మంతరావు ఆధ్వర్యంలో టిపిసిసి రాష్ట్ర నాయకులు గంప మహేందర్‌రావు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అయా కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## గౌరవెల్లి ప్రాజెక్టు కెనాల్ కాల్వను సందర్శించిన అడిషనల్ కలెక్టర్

**అక్కన్నపేట, డిసెంబరు 19, ప్రభాతవార్త :** మండలంలోని గౌరవెల్లి ప్రాజెక్టు కెనాల్ కాలువ పనులను మంగళవారం రోజున సిద్దిపేట అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ సందర్శించారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న కెనాల్ కాలువ పనులను ఉపాధి హామీ కూలీలతో మరమ్మత్తులు చేయించాలని అధికారులను ఆదేశించి గౌరవెల్లిలోని ప్రభుత్వ పాఠశాలతో పాటు నర్సరీలను పరిశీలించారు. అనంతరం మండలంలోని అంతకపేట గ్రామంలో నడుస్తున్న ఉపాధిహామీ పనులను పరిశీలించారు. జరుగుతున్న పని వివరాలు, వేతనాలు వారి సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డివొ జగదేవ్‌ఆర్య, ఎపిడి ఒబులేష్, ఇరిగేషన్ అధికారులతో పాటు ఎంపిడివొ సత్యపాల్‌రెడ్డి, ఏపివొ ప్రభాకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ మున్సిపల్ సాధారణ సమావేశం వాయిదా

**నర్సాపూర్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** నర్సాపూర్ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ అధ్యక్షతనలో సాధారణ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. మెజార్టీ సభ్యులు హాజరుకానందున సమావేశాన్ని వాయిదా వేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ మాట్లాడుతూ సమావేశంలో కోరం లేనందున హాజరైన సభ్యుల సూచనలతో తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందన్నారు. తదుపరి సమావేశాన్ని నిర్వహించే తేదీని త్వరలోనే సమాచారం అంది స్తామన్నారు. ఇటీవల మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టాలని కౌన్సి లర్‌లు జిల్లా అదనపు కలెక్టర్ కు ఫిర్యాధు చేసిన నేపధ్యంలో ఈ సమావేశానికి మిగతా సభ్యులు హాజరు కాలేక పోతున్నారనే చర్చ నర్సాపూర్ పట్టణంలో సాగుతుంది.

## హస్తకళలో పురోగతిని సజావుగా కొనసాగించడమే లక్ష్యం

**శామిర్‌పేట డిసెంబరు19, ప్రభాతవార్త :** అత్యుత్తమ అభరణాల ప్రపంచంలో ప్రసిద్ధి చెందిన కీర్తిలాల్స్, తన తాజా టెక్ రివల్యూషన్ జ్యువెలరీ శ్రేణితో నగల డిజైన్లు మరియు హస్తకళల రంగంలో సంచలనాత్మక పురోగతిని పరిచయం చేయడం గర్వంగా ఉంది. ఈ వినూత్న శ్రేణి చక్కటి డిజైన్ మరియు నిత్యనూతనంగా ఉండే సౌందర్యవంతమైన హస్తకళతో అంతర్గత అత్యాధునిక సాంకేతికతను సజావుగా మిళితం చేస్తుంది. డైరెక్టర్ సీమా మెహతా మాట్లాడుతూ...హస్తకళలో తాజా పురోగతిని సజావుగా అనుసంధానించామని తెలిపారు.

# 23 నుంచి జెడ్‌పిఎల్ క్రికెట్ టోర్నీ

**జహీరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** ఈ నెల 23వ తేదీ నుంచి జహీరాబాద్ ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను పట్టణంలోని బాగారెడ్డి స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు నయిం తెలిపారు. మెగా టోర్నమెంట్‌లో 20 జట్లు పాల్గొంటున్నాయన్నారు. టోర్నీ మొదటి విజేతలకు50వేలు, రన్నర్ జట్టుకు రూ. 30 వేల నగదు బహుమతులను అందచేయనున్నామ న్నారు. మొదటిబహుమతి స్పాన్సర్‌గా జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు బిబి పాటిల్, రెండవ బహుమతి స్పాన్సర్‌గా బిఆర్ఎస్ నాయకులు దేశెట్టి పాటిల్‌లు నిలుస్తున్నారన్నారు. క్రికెట్ అభిమానులు టోర్నమెంట్‌ను వీక్షించేందుకు స్టేడియంలో తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు నయిం వివరించారు.

## విద్యార్థులు సాంకేతిక నైపుణ్యతను పెంపొందించుకోవాలి



ఏయూలో జరిగిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ప్రొఫెసర్లు, విద్యార్థులు

**ఘట్‌కేసర్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో బిటెక్ 3వ సంవత్సరం విద్యార్థులకు క్యాంపస్ టె కార్పొరేట్ కనెక్ట్ అనే అంశంపై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏయూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సీఎస్ఐ, టాస్క్ సహకారంతో పరిశ్రమలో సాఫ్ట్‌స్కిల్ పాత్రపై అవగాహన కల్పించేందుకు ఈసదస్సును ఏర్పాటు చేశారు. రెసొర్సిఎస్ టెక్నాలజీ సొల్యుషన్స్ సీఈఓ ప్రవీణ్‌కుమార్ మదారి, ఎస్ఓఈ డీన్ వి.విజయకుమార్, ఏఐ విభాగాధిపతి ఎ.మల్లికార్జున్‌రెడ్డిలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏఐ ప్రోగ్రాంశాఖ-కార్యక్రమ సమన్వయకర్త సరళ, డీన్ విజయకుమార్‌లు మాట్లాడుతూ విద్యార్థులకు మృదువైన నైపుణ్యాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కార్పొరేట్ రంగంలో విజయం సాధించడానికి నైపుణ్యాలను మెరుగుపరచడంలో పాత్రను ఎలా అర్థం చేసుకుంటుందో వివరించారు. ఏఐ విభాగాధిపతి మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనాలని తగిన ప్రోత్సాహం ఉంటుందన్నారు. ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ కమ్యూనికేషన్ స్కిల్స్, టైమ్ మేనేజ్‌మెంట్, టీమ్ బిల్డింగ్ సమస్య పరిష్కారంపై తెలియజేశారు. టీమ్ బిల్డింగ్, టైమ్ మేనేజ్‌మెంట్ ఇమిడ్చేందుకు విద్యార్థును విభిన్న పనులు, కార్యకలాపాలు చేసేలా వివరించారు. ఇంటరాక్టివ్ సెషన్, క్యాంపస్ నుంచి కార్పొరేట్ శిక్షణ సాఫ్ట్ స్కిల్ ప్రొగ్రామ్, విద్యార్థులు కార్పొరేట్ జీవితంలోకి సాఫీగా మారడానికి సహాయపడుతుందని విద్యార్థులకు వివరించారు

## 3 రోజులు మిషన్ భగీరథ నీటి సరఫరా బంద్

**జహీరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** మునిపల్లి మండలం భూసిరెడ్డిపల్లి గ్రామం వద్ద గల మిషన్ భగీరథ పైప్‌లైన్ మరమ్మతుల కారణంగా ఈ నెల 19 నుంచి 21వ తేదీవరకు జహీరాబాద్ పట్టణానికి నీటిసరఫరా ఉండదని జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్ సుభాష్‌రావు తెలిపారు. అసౌకర్యానికి ప్రజలు అధికారులకు సహకరించాలని, ఇతర మార్గాల ద్వార నీటిని సమరూర్చుకోవాలని సూచించారు.

## ఎఫ్ఎల్ఎన్‌పై సమీక్షించిన అదనపు కలెక్టర్

**సంగారెడ్డి మున్సిపాలిటి, డిసెంబరు 19, ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం పురోగతి, ఎదురవుతున్న ఇబ్బందులపై జిల్లా అధనపు కలెక్టర్ చంద్రశేఖర్ మంగళవారం సమీక్షించారు. మండలాల విద్యాధికారులు, మండల నోడల్ అధికారులు, డిఆర్‌పిలతో మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశాన్ని ఉద్దేశించి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ మన ఊరు మన బడి పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా ఎంపిక చేసుకుని కార్యక్రమానినవిజయవంతంగా నిర్వ హించి మిగతా పాఠశాలలకు ఆదర్శంగా నిలవాలన్నారు. విద్యా ప్రమాణాలు మెరుగుకు ప్రతి ఉపాధ్యాయులు అంకితభావంతో విధులు నిర్వహించేలా చూడాలని సూచించారు.

## ప్రజలకు బీమా సదుపాయాలను అందిస్తుంది

**శామిర్‌పేట డిసెంబరు19, ప్రభాతవార్త :** ప్రతి ప్రాంతంలోని ప్రజలకు బీమా సదుపాయాలను అందుబాటులోకి తీసుకువచ్చే ఒక మార్గదర్శక ప్రయత్నంలో భాగంగా పిబిపార్ట్‌నర్స్ పాలజీబజార్ ఇన్సూరెన్స్ బ్రోకర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఒకే చోట డైనమిక్ పాయింట్ ఆఫ్ సేల్స్ పర్సన్ వ్యాపారం ద్వారా బ్రింగ్ ఇన్సూరెన్స్ టు భారత్ అనే లక్ష్యంతో వేగంగా ముందుకు సాగుతోంది. ఏజెంట్ భాగస్వాములతో చురుకుగా వ్యవహరిస్తూ, అంతరాయం లేని డిజిటల్ పరిష్కారాలను అందిస్తూ ప్రముఖ బిటుబిటుసి డిజిటల్ బీమా ప్లాట్‌ఫారమ్‌గా ఉద్భవించింది.

## ఆసుపత్రిలో ఖర్చులు భరించిన ఎమ్మెల్యే

**దవాఖానలో సుమారు రూ.3లక్షలు చెల్లింపు**



ఆస్పత్రి నుండి డిశ్చార్జ్ అవుతున్న క్షతగాత్రుడు శ్రీకాంత్

**నందిగామ డిసెంబరు19, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రి పాలైన నందిగామ మండలం వీర్లపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ (29) ఈ వారం డిశ్చార్జ్ అయ్యారు. గత పది రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై తలకు కాళ్లకు తీవ్రగాయలై, శంషాబాద్ లిమ్స్ ఆప్పత్రిలో చేరారు. ప్రమాద సంఘటన తెలిసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రుని పరామర్శించారు. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీకాంత్ నయం కావడానికి అయ్యే పూర్తి ఖర్చులు తానే భరిస్తానని అప్పు ట్లో శ్రీకాంత్ తల్లిదండ్రులకు మాట ఇచ్చి దైర్యం చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం మంగళవారం ఆసుపత్రిలో రూ.3లక్షలు చెల్లించి ఎమ్మెల్యే మాట నిలుపుకోవడంతో శ్రీకాంత్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపారు. శ్రీకాంత్ కోలుకొని డిశ్చార్జ్ అయినట్లు వీర్లపల్లి సర్పంచ్ చిందం రాములమ్మ కుమారుడు చిందం నరసింహ తెలిపారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో సిఎం రేవంత్‌రెడ్డి ఫొటోలను అధికారులు ఏర్పాటు చేయాలి

**-జిల్లా కాంగ్రెస్ నాయకులు మహేందర్ యాదవ్**

**శామీర్‌పేట, డిసెంబరు 19, ప్రభాతవార్త**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందున ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫోటోలను ఏర్పాటు చేయాలని, కొన్ని కార్యాలయాల్లో ఇప్పటికీ మాజీ సిఎం కెసిఆర్ ఫోటోలు ఉన్నట్లు తొలగించలేదని, ప్రభుత్వ కార్యాలయాల్లో సిఎం రేవంత్‌రెడ్డి ఫోటోలు ఏర్పాటు చేయనందున వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వ అధికారులను కోరటం జరుగుతుందని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎం.మహేందర్‌యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టరేట్‌లోని వివిధ కార్యాలయాల్లో, మండల కార్యాలయాల్లోనూ పలు చోట్ల పర్యటిస్తే సిఎం రేవంత్‌రెడ్డి ఫోటోలు ఏర్పాటు చేయలేదని వెంటనే ఏర్పాటు చేయాలని, అదే విధంగ కొన్ని కార్యాలయాల్లో మాజీ సిఎం కెసిఆర్‌ఫోటోలు ఉన్నాయని వాటిని వెంటనే తొలగించి నూతన సిఎం రేవంత్‌రెడ్డి ఫోటోలు ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అధికారులు బాధ్యతాయుతంగ వ్యవరించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. గతంలో మాజీ సిఎం కెసిఆర్ అధికారం చేపట్టగానే వెంటనే కార్యాలయాల్లో సిఎం ఫోటో ఏర్పాటు చేశారని మరీ కాంగ్రెస్ నూతన ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టినందున నూతన సిఎం రేవంత్‌రెడ్డి ఫోటోలను ఏర్పాటు చేయాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు మహేందర్‌యాదవ్ కోరారు.

## ఏయూలో నానోటెక్నాలజీ కౌన్సిల్ స్టూడెంట్ చాప్టర్ ప్రారంభం



ఏయూలో జరిగిన నానోటెక్నాలజీ కౌన్సిల్ స్టూడెంట్ బ్రాంచ్ చాప్టర్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న సుదర్శన్, సంతోష్ శివసుబ్రమణి, శ్రీనివాస్‌చలపతి

**ఘట్‌కేసర్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో ఐఈఈఈ రోబోటిక్స్ అండ్ ఆటోమేషన్ సొసైటీ, నానోటెక్నాలజీ కౌన్సిల్ స్టూడెంట్ బ్రాంచ్ చాప్టర్ ప్రారంభించారు. ఏయూ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐఈఈఈ రోబోటిక్స్, ఆటోమేషన్ సొసైటీ హైదరాబాద్ సెక్షన్ చైర్ డాక్టర్ జె.సుదర్శన్, నానోటెకా న్లజీ మండలి చైర్ డాక్టర్ సంతోష్ శివసుబ్రమణిలు విచ్చేసి ప్రారంభించి మాట్లాడారు. స్టాటిస్టికల్ ఓవర్‌వ్యూ ఆఫ్ ఎగ్జిస్టింగ్ రొబోట్స్ అండ్ ఇంట్రడక్షన్ టు ఇండస్ట్రీ 5.0పై వారు తెలియజేశారు. ఈవిద్యార్థి చాప్టర్ రోబోటిక్స్ ఆటోమేషన్, నానోటెక్నాలజీ రెండు విశిష్ట రంగాల ఏకైక సమ్మేళనం, ఇది ప్రపంచంలోనే ఐఈఈఈ మొట్టమొదటి విద్యార్థి చాప్టర్ అనురాగ్ యూనివర్సిటీ మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు ఆర్ఏఎస్, ఎన్‌టీసీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు స్వాతి (చైర్) ప్రజ్వల్ (వైఎస్-చైర్), చరణ్ సన్నీ (కార్యదర్శి) ఇతర విద్యార్థి సభ్యులు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ శ్రీనివాస్ చలపతి, ఏసీఈ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ మధు, అధ్యాపకులు హజరై విద్యార్థులను అభినందించారు. ఏయూలో ఐఈఈఈ-ఆర్ఏఎస్, ఎన్‌టిసి స్టూడెంట్ చాప్టర్ కోసం సహయ ప్రొఫెసర్, ఫాకల్టీ సలహాదారులు డాక్టర్ జె.కుమార్‌సిద్దాని ఈవెంటన్‌ను సమన్వయం చేశారు.

# విద్యుత్ షార్టుసర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని గణేష్‌నగర్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోయిన ఇల్లు

**శంకర్‌పల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త:** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని గణేష్‌నగర్‌లో కరెంట్ షార్ట్ సర్క్యూట్‌తో ఓ రేకుల ఇల్లు కాలి బూడిద అయ్యింది. ఈ సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గణేష్‌నగర్ కాలనీలో నివాసం ఉంటున్న వడ్డే అనసూయ కూరగాయలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తోంది. విద్యుత్ షార్టుసర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఇంట్లోని సామాన్లు అంతా కాలి బూడిదయ్యాయి. ఇం ట్లో దాచుకున్న రూ.30 వేల నగదు కూడా కాలిపోయిందని అమె కన్నీటి పర్యంతమైంది. ఈ సంఘటన ప్రాంతాన్ని ఆర్ఐ సుప్రియ పరిశీలించారు.

## గంజాయి పట్టివేత, ముగ్గురు అరెస్టు

**శంకర్‌పల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త:** గుట్టు చప్పుడుకాకుండా గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను శంకర్‌పల్లి పోలీసులు అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. డిఐ నాగరాజు ఆధ్వర్యంలోని బృందం బీహార్ రాష్ట్రానికి చెందిన పప్పు అలం (34), తబ్రేజ్ (30), కుర్షీద్ (53) అనే నిందితులను మంగళవారం అరెస్టు చేశారు. ఈ ముగ్గురు మండలంలోని మోకిల గ్రామంలో కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కాగా మంగళవారం బీహార్‌కు వెళ్లి గంజాయి తీసుకువచ్చి దొంతాన్‌పల్లి గ్రామ శివారులోని కళాశాల విద్యార్థులకు, మున్సిపాలిటీ పరిధిలోని యువతకు విక్రయించడానికి ప్రయత్నిస్తుండగా డిఐ నాగరాజు, డిఎస్ఐ సత్యనారాయణ, సిబ్బంది ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 560 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## యాచారంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



యాచారంలో సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి ,భాస్కర్ గుప్తా,మస్కు నరసింహ,డేవిడ్ రాజు,కిస్టాఫం

**యాచారం డిసెంబరు19,ప్రభాతవార్త :**
ప్రభు ఆశీర్వాదంతో సమస్త జనులు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి కోరారు.మంగళవారం యాచారం మండల కేంద్రంలో క్రిస్మస్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే తనయుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి విచ్చేశారు. సెమీ క్రిస్మస్ వేడుకల్లో చిన్నారులు ఆటపాట సంస్కృతి కార్యక్రమాలతో అలరించారు.అభిషేక్ రెడ్డి సెమీ క్రిస్మస్ సందర్భంగా అక్కడ విచ్చేసిన పాస్టర్స్‌కు నూతన వస్త్రాలను బహుకరించారు. కేక్ కట్ చేసిన అనంతరం వారితో అప్యాయంగా పలకరిస్తూ ముచ్చటించారు.అక్కడ నృత్యం చేసిన చిన్నారులతో కాసేపు ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు క్రిస్టఫర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మస్కు నరసింహ,కాంగ్రెస్ జిల్లా నాయకులు ఉప్పల భాస్కర్,పాస్టర్స్ డేవిడ్ రాజు,జయప్రకాష్,రామకృష్ణ యాదవ్,శాంసన్,పాల్గొన్నారు.

## బూత్ లెవల్ అధికారులతో తహసీల్దార్ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీకాంత్ రెడ్డి

**యాచారం డిసెంబరు19,ప్రభాతవార్త :**
18 ఏళ్ల నిండిన వారందరూ జనవరి 1 2021 లోపు కొత్త ఓటర్ల కోసం నమోదు చేసుకోవాలని తహసీల్దార్ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు.యాచారం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశ మందిరంలో తహసీల్దార్ శ్రీకాంత్ రెడ్డి,ఎంపిడివో విజయలక్ష్మి,డిప్యూటీ తహసీల్దార్ సాగర్ బూత్ స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ... జనవరి1 2024లోపు నూతన ఓటర్ల పేరు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలని అందుకు బూత్‌స్థాయి అధికారులు సహకరించాలని తెలిపారు.మృతి చెందిన వారు పేర్లను ఓటర్ జాబితా నుంచి తొలగించాల్సిఉంది ఉందని సంబంధిత క్షేత్రస్థాయి సిబ్బంది వాటిని తక్షణమే నిర్వర్తించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బూత్‌లెవెల్ ఆఫీసర్లు గ్రామ కార్యదర్శులు,అంగన్‌వాడీ టీచర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత బస్సు పథకం అందరికీ వద్దు



**ఆదిభట్ల డిసెంబరు19,ప్రభాతవార్త :**
తెల్ల రేషన్ కార్డుదారులకే ఉచిత బస్సు పథకంలో అనుమతించాలని ధర్మ సమాజ పార్టీ జిల్లా కమిటీ ప్రభుత్వాని డిమాండ్ చేసింది.సోమవారం రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్ కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ భారతి హోలీకేరిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.ధనవంతులైన మహిళలకు ఉచిత ప్రయాణాన్ని నియంత్రించాలని తెలిపారు.నెలకు లక్ష రూపాయలు సంపాదించే మహిళా ఉద్యోగులకు ఉచిత ప్రయాణం కల్పించడం అనవసరం అన్నారు. దీనివల్ల ఆర్టీసీకి నష్టం జరుగుతుందని స్పష్టం చేశారు.ఈ ఉచిత పథకాల వల్ల ఉపయోగం లేదని దీనికి బదులుగా నిత్యవసర సరుకుల రేటు తగ్గించి ఉచిత విద్యా,వైద్య పథకాలను ప్రవేశపెట్టాలని తమ వినతిపత్రంలో వివరించారు.

## సంస్కృతి టౌన్‌షిప్‌లో అనాథ పిల్లలకు దుప్పట్లు పంపిణీ



పోచారం సంస్కృతి టౌన్‌షిప్‌లో గల ఆగా పే అనాథ ఆశ్రమంలో పిల్లలకు దుప్పట్లు అందజేసిన చైర్మన్ బి. కొండల్ రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:**
అనాథ పిల్లలకు స్వచ్ఛంద సంస్థలు నిత్యావసర సరుకులతో పాటు దుప్పట్లు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని పోచారం మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ సంస్కృతి టౌన్‌షపిలో గల ఆగా పే అనాథ ఆశ్రమంలో నివాసం ఉంటున్న చిన్నారులకు రిలయాబుల్ ట్రస్ట్ వారు మంగళవారం నిత్యావసర సామాగ్రితో పాటు చలి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని అందజేసిన దుప్పట్లను చైర్మన్ బి. కొండల్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రిలయాబుల్ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను కొనియాడారు. సంస్థ ప్రతినిధి రవికి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిలర్ బి. హరిప్రసాద్‌రావు, అనాథ ఆశ్రమ ప్రతినిధి మోజెస్ వనజ, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

**ఆదిభట్ల డిసెంబరు19,ప్రభాతవార్త :** కాకినాడలో జరిగిన రెండో ఇన్విటేషనల్ నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్ షీప్‌లో ఆదిభట్ల మున్సిపాలిటీ సమీపంలో గల బొంగులూరులోని నలంద హై స్కూల్ విద్యార్థులు వి.శ్రీనిత్ కుమార్,జోషన్ని పాల్గొని ప్రతిభ చాటారు.శ్రీనిత్ కుమార్ స్పేరింగ్‌లో గోల్డ్ మెడల్,కటాస్‌లో బ్రాంజ్ మెడల్ సాధించగా జోషన్ని కటాస్‌లో రజతపతకం సాధించారు. వారితో పాటు మాస్టర్ శ్రీనివాస్‌ను స్కూల్ యాజమాన్య సభ్యులు వెంకటేశం అభినందించారు.వీరిని చూసి మరింతమంది విద్యార్థులు తమ టాలెంట్ బయటికి తీసి ముందుకు రావాల్సిందిగా కోరారు.



## వరినారు మడుల సంరక్షణకు శాస్త్రీయ సూచనలు పాటించాలి

### - రైతులతో వ్యవసాయాధికారి రాగమ్మ



యాసంగిలో చలి ప్రభావం కారణంగా వరి నారుమడుల సంరక్షణకు గాను రైతులకు సూచనలు ఇస్తున్న మొయినాబాద్ మండల వ్యవసాయాధికారిణి రాగమ్మ

**మొయినాబాద్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:**
యాసంగిలో చలి ప్రభావం కారణంగా వరి నారుమడుల సంరక్షణకు తాము ఇచ్చే శాస్త్రీయ సలహాలను పాటించాలని మొయినాబాద్ మండల వ్యవసాయాధికారిణి రాగమ్మ రైతులకు సూచించారు. మండలంలోని శ్రీరామ్‌నగర్ గ్రామంలో రైతులకు వరి నారుమడుల సంరక్షణకు సంబంధించి మంగళవారం పలు సూచనలు చేశారు. రైతుల పంట పొలాల వద్దకు ఆమె చేరుకుని అవసరమైన సూచనలు, సలహాలు అందించారు. యాసంగిలో చలి ప్రభావం నుంచి నారు మడులలో నారు ఎదగకపోవడం, ఆకులు పసుపు, ఎరుపు రంగులోకి, కొన్నిసార్లు నారు చనిపోవడం వంటి వాటిపై రైతులు చేపట్టాల్సిన రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. సాయంత్రం వేళలో నారుమడిలో నీరు తీసివేసి పడటి పూట వెచ్చటి నీరు పెడుతూ ఉండాలని సూచించారు. జింకు లోపం వల్ల ఆకులపై తుప్పు మచ్చలు ఏర్పడకుండా జింకు సల్ఫేట్ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని అన్నారు. అలాగే నారు ఆరోగ్యంగా పెరగడానికి యూరియా వేస్తున్నప్పుడు ఒక కిలో యూరియాకి 2 గ్రాముల కార్బెండాజిమ్+మాంకోజెబ్ మిశ్రమ మందును కలిపి పిచికారి చేయాలని తెలిపారు. కాండం తొలిచే పురుగు బారిన పడకుండా కార్బొఫురాన్ 3జి గుళికలు ఎకరాకు సరిపడా నారుమడికి ఒక కిలో చొప్పున చల్లాల్సి ఉంటుందని వ్యవసాయాధికారిణి సూచించారు. అగ్గితెగులు ఆశించకుండా ముందు జాగ్రత్తగా ట్రైసైక్లోజాల్ 0.6 గ్రాములు లీటర్ నీటికి చొప్పున పిచికారి చేయాలని ఆమె రైతులకు వివరించారు.

## జనవరి 1 నాటికి కొత్త ఓట్లు నమోదు చేసుకోవాలి

### - 20 నుంచి ఓటర్ లిస్ట్‌లపై పని చేయాలి
### -తలకొండపల్లిలో బిఎల్ఓ సమావేశంలో కల్వకుర్తి ఆర్డివో శీను



**తలకొండపల్లి డిసెంబరు19,ప్రభాతవార్త :**
కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఈనెల 20 నుంచి ఓటర్ లిస్టులపై బిఎల్వోలు పనిచేయాలని కల్వకుర్తి ఆర్డిఓ శీను తెలిపారు.మంగళవారం తలకొండపల్లి మండల కేంద్రంలో తహసీల్దార్ రంగారెడ్డి అధ్యక్షతన మండల బిఎల్‌వోలకు ఓటర్ లిస్ట్‌లపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కల్వకుర్తి ఆర్డివో శ్రీను మాట్లాడుతూ...ఈనెల 20 నుంచి జనవరి 5వరకు ఓటర్ లిస్టులపై చేర్పులు మార్పులు చేసేందుకు ప్రజలను ప్రోత్సహించాలన్నారు.జనవరి 6 నుంచి అభ్యంతరాలను స్వీకరించి ఫిబ్రవరి 2న ముగించాలని ఆయన సూచించారు.ఫిబ్రవరి 8న తుది ఓటర్ లిస్టు జాబితా విడుదల కానున్నందున ఆయా గ్రామాల్లోని ప్రజలందరికి అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.నూతనంగా ఓటు హక్కు నమోదు చేసుకునేవారు జనవరి 1వరకు 18 సంవత్సరాల పూర్తి చేసుకున్న వారికి అవకాశం ఉన్నట్లు ఆయన తెలియజేశారు.ప్రతి బిఎల్ఓ గ్రామ ప్రజలందరికి అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రంగారెడ్డి,ఆర్ఐ భాగ్యలక్ష్మి,ఆయా గ్రామాల బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి : కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**చేవెళ్ల, డిసెంబర్ 19 ప్రభాతవార్త :**
కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వాటిని క్లుప్తంగా ప్రజలకు అర్ధమయ్యేలా వివరించాలని చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చేవెళ్ల మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో వికసిత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తెలిపారు. ప్రజల వద్దకు ప్రభుత్వాన్ని పంపిస్తున్న గొప్ప ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అని అన్నారు. భారతదేశం అభివృద్ధి చెందాలంటే మరోసారి మోడీయే ప్రధాని కావాలని తెలిపారు. ప్రజలు ఈ కార్యక్రమంను ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బూర రవీందర్‌రెడ్డి, శ్రీరామ్‌నగర్ సర్పంచ్, స్టేట్ కౌన్సిల్ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి,ప్రభుత్వ అధికారులు,గ్రామస్తులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



వికసిత్ సంకల్ప యాత్రలో మాట్లాడుతున్న చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి.

## అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అమలు

### -6 గ్యారెంటీలతో ప్రజలకు న్యాయం: జడ్పీచైర్మన్



ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలో అవుషాపూర్ షాదీముబారక్ లబ్దిదారుకు చెక్కు అందజేస్తున్న జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:**
అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన ఏర్పాట్లు చేస్తుందని మేడ్చల్ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయం సమావేశపుహాలులో మంగళవారం కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ పథకాలకు సంబంధించిన 18 మంది లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డితో కలిసి స్థానిక ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీకి 8, పోచారం మున్సిపాలిటీకి 5, ఘట్‌కేసర్ మండలానికి 5 చొప్పున రూ.1,00,116ల చెక్కులను వారు పంపిణీ చేశారు. జడ్పీచైర్మన్ శరత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వంద రోజుల్లో 6 గ్యారెంటీల సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఇప్పటికే రాజీవ్‌ఆరోగ్యశ్రీ, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం అమలు చేసిందని, త్వరలో ప్రజలకు ఇచ్చిన మిగతా పథకాలను అందుబాటులోకి తీసుకువస్తారని తెలిపారు. ఆడబిడ్డ పెళ్లి చేస్తే లక్ష రుపాయలతో పాటు తులం బంగారం కూడా అందించే పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన పేదలు ధరఖాస్తు చేసుకొని లబ్ది పొందాలని సూచించారు. పార్టీలకతీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపట్టి ప్రజలకు మేలు చేసేలా అందరూ కలిసి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, వైఎస్ ఎంపిపి కర్రె జంగమ్మ, ఘట్‌కేసర్, పోచారం మున్సిపాలిటీల చైర్‌పర్సన్లు ముల్లి పావని జంగయ్యయాదవ్, వైఎస్ చైర్మన్లు పలుగుల మాధవరెడ్డి, నానావత్ రెడ్డియానాయక్, తహశీల్దార్ జి.కృష్ణ, ఎంపిడిఓ వై.అరుణ, సర్పంచులు ఒరుగంటి వెంకటేశ్‌గౌడ్, ఏనుగు కావేరి మశ్చేంధర్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు పులకంటి భాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, బండారి అంజనేయులుగౌడ్, కడుపొల్ల మల్లేశ్, కుతాడి రవీందర్, సుర్వి రవీందర్‌గౌడ్, కోఆప్షన్‌సభ్యులు అక్రమ్‌అలీ, సహకార సంఘం డైరక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, చందుపట్ల ధర్మారెడ్డి, కీసరగుట్ట డైరక్టర్ ఎంపాల సుధాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మందడి సురేందర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసిలు మేకల నర్సింగ్‌రావు, చిల్కూరి గోపాల్‌రెడ్డి, కందుల కుమార్, మాజీ వార్డుసభ్యులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, మామిండ్ల ముత్యాలుయాదవ్, పడిగెం వెంకటేశ్వరావు, కీసరగుట్ట మాజీ డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

## అయ్యప్పలకు అన్నదానం పూర్వజన్మ సుకృతం

### -మేకగూడ యువ కాంగ్రెస్ నేత బండారు రాజు ముదిరాజ్



మేకగూడలో స్వాములకు అన్నదానం నిర్వహిస్తున్న బండారు రాజు ముదిరాజ్

**నందిగామ డిసెంబరు19,ప్రభాతవార్త :**
పిట్ట కొంచెం కూత ఘనం అన్నట్లుగా వయస్సులో చిన్నవాడైనా ప్రజాసేవయే పరమార్ధంగా భావించి సమాజ సేవలో ముందుకు సాగుతూ పలువురికి ఆదర్శంగా నిలిచాడు.నందిగామ మండలం మేకగూడ గ్రామానికి చెందిన యువ కాంగ్రెస్ నేత బండారు రాజు ముదిరాజ్ మేకగూడ గ్రామానికి చెందిన యువ కాంగ్రెస్ నేత బండారు రాజు ముదిరాజ్ గ్రామంలో 41 రోజుల పాటు దీక్ష చేపట్టిన అయ్యప్ప స్వాములకు స్థానిక హనుమాన్ దేవాలయం సన్నిధానంలో సొంత ఖర్చులు వెచ్చించి నిత్యం అన్నదానం చేస్తున్నారు.ఈ సందర్భంగా అన్నదాన ప్రభువు బండారు రాజు ముదిరాజ్ మాట్లాడుతూ...అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామన్నారు.ఓంకార మూర్తి అయ్యప్పను కొలిచిన భక్తులందరికి మంచి జరగాలని ఆయన కోరుకున్నారు.అయ్యప్ప మాల ధరించిన గురుస్వామిలు రాందేవ్ రెడ్డి,మేకం రాజు ముదిరాజ్,గోపాల్ యాదయ్య,మెక్కం శేఖర్,మెక్కం రమేష్‌ల ఆశీర్వాదంతో అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.అయ్యప్ప స్వాములకు నిత్యం అన్నదానం చేస్తున్న బండారు రాజు ముదిరాజ్ సేవలను చుట్టుపక్కల అయ్యప్ప స్వాములు,గ్రామస్తులు,పలువురు అభినందిస్తున్నారు.

## మృతుడు కుటుంబానికి రూ.3 వేలు అందజేత

**కోట్‌పల్లి,డిసెంబరు 19, ప్రభాతవార్త :** కోట్‌పల్లి మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో మంగళి అనంతయ్య ఆకస్మాత్తుగా మృతి చెందాడు విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచు గోడ్డలి మల్లయ్య, మృతుడు కుటుంబానికి ఓదార్చి తన ప్రగఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం మృతుడు కుటుంబ సభ్యులకు తనవంతుగా 3, వేల రూపాయాలను అందజేశారు.అయన వెంట గ్రామస్థులు తదితరులు ఉన్నారు,

## ఘనంగా ప్రారంభమైన స్మార్ట్ ఇండియా హ్యాకథాన్



.కాచవాని సింగారంలోని నల్లమల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ప్రారంభమైన స్మార్ ఇండియా హ్యాకథాన్ 2023 పోస్టర్‌ను ఆవిష్కరించిన ఏఐసీటీఈ అసిస్టెంట్ డైరక్టర్ రాకేష్ కుమార్ తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలంలోని కాచవాని సింగారంలో నల్ల మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఐదు రోజుల పాటు నిర్వహించే స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2023 కార్యక్రమం మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. దివ్యానగర్‌లోని నల్లమల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ప్రారంభమైన జాతీయస్థాయి స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ కార్యక్రమాన్ని కేంద్ర మంత్రిత్వశాఖ, ఏఐసీటీఈ సంయుక్తంగా 2017 నుండి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నల్లమల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో 19 నుండి 23 వరకు జరిగే స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ కార్యక్రమాన్ని ఏఐసీటీఈ అసిస్టెంట్ డైరక్టర్ డాక్టర్ రాకేష్ కుమార్ గంజు, పుణేకు చెందిన సుప్రియ మంగ్లేకర్‌లు హాజరయి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ అత్యుత్తమ విద్యావిధానాన్ని కొనసాగిస్తున్న మల్లారెడి ఇంజినీరింగ్ కళాశాలకు స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ కార్యక్రమాన్ని నిర్వహించే అవకాశం దక్కడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఐదు రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని విద్యార్థులకు అన్ని వసతులు కల్పించి విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లమల్లారెడ్డి కళాశాల డైరక్టర్ దివ్య నల్ల, కళా శాల చైర్‌పర్సన్ కేతిరెడ్డి సంధ్యావతి, మల్లారెడ్డి స్కూల్ డైరక్టర్ స్నేహ నల్ల, ప్రిన్సిపాల్ ఎంఎన్‌వి. రమేశ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ



పడిపూజలో పాల్గొన్న స్వాములు

**షాబాద్, డిసెంబర్ 19, ప్రభాతవార్త :**
స్వామియే శరణం అయ్యప్ప అంటూ ముద్దెంగూడ గ్రామం మర్మోగింది. షాబాద్ మండల పరిధిలోని ముద్దెంగూడ గ్రామ శివారులో లింగంమూర్తి దేవాలయం ఆవరణలో స్వాములు ఏర్పాటు చేసిన పడిపూజ కార్యక్రమానికి శ్రీశివశంకర్‌రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప స్వాములు పాడిన పాటలకు భక్తులు మంత్రముగ్దులయ్యారు. ఈకార్యక్రమంతో సర్పంచ్ కుర్వ జయమ్మసుదర్శన్, ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, ఆయా గ్రామాల స్వాములు ఉన్నారు.

## పేదలకు తక్కువ వడ్డీతో రుణాలు అందించాలి

### - షాబాద్ సర్పంచ్ తమ్మలి సుబ్రహ్మణ్యేశ్వరిరవీందర్

**షాబాద్, డిసెంబర్ 19, ప్రభాతవార్త :** వ్యాపారాలు ప్రజల నమ్మకాన్ని పొందినప్పుడే పదికాలాల పాటు కొనసాగుతాయని షాబాద్ సర్పంచ్ తమ్మలి సుబ్రహ్మణ్యేశ్వరిరవీందర్ అన్నారు. షాబాద్ మండల కేంద్రంలో ముత్తూట్ ఫైనాన్స్ బంగారు రుణాలు నూతనంగా ఏర్పాటు చేసిన శాఖ కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరళీకృత సేవలందించేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో క్లస్టర్ ఏరియా మేనేజర్ రమేష్‌రెడ్డి, మేనేజర్ శ్రీనివాస్‌లు,ఎంపీటీసీ ఆశోక్, అడ్మిన్ మేనేజర్ శివ, అధికారులు మధుసూదన్, తిరమల్‌రెడ్డి, యాదగిరి, సాగర్, నవీన్, మాజీద్, నాయకులు దండు రాహుల్‌గుప్తా, మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

## కొరివి కృష్ణస్వామి సేవలు చిరస్మరణీయం



కొరివి కృష్ణస్వామి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

**షాబాద్, డిసెంబర్ 19, ప్రభాతవార్త :**
ముదిరాజుల సంక్షేమానికి కృషి చేసిన కొరివి కృష్ణస్వామి చేసిన సేవలు చిరస్మరణీయమని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు లింగం తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ముదిరాజ్ భవన్‌లో కొరివి కృష్ణ స్వామి వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ కూర వెంకటయ్య, సంఘం ప్రధాన కార్యదర్శి మాసయ్య, నాయకులు వెంకటయ్య, శ్రీనివాస్, జనార్దన్, యాదగిరి, పోచయ్య తదితరులు ఉన్నారు.

## తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు



తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు

**షాబాద్, డిసెంబర్ 19, ప్రభాతవార్త :**
తెలంగాణలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించి అధికారంలోకి రావడం, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రథసారథి, టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రిగా అయిన సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరుడు ఎనుముల కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పారీట నాయకులు తిరుపతి వెంకటేశ్వర స్వామికి మొక్కులు చెల్లించుకోవడం జరిగింది.

## డాక్టరేట్ అందుకున్న ఉపాధ్యాయుడు ఎండి బషీర్



ముస్లీం వాధ కథనాలు కథల రూపంలో రాసి డాక్టరేట్ అందుకున్న గూడూరు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు యండి బషీర్

**కందుకూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త:**
తెలంగాణ ముస్లీం వాద కథలు వస్తు శిల్ప వైవిద్యం అనే అంశంపై పరిశోధనాత్మక కథలను అందించిన గూడూరు ఉన్నత పాఠశాల తెలుగు భాషోపాధ్యాయుడిగా పనిచేస్తున్న మహమ్మద్ బషీర్ పిహెచ్‌డి పట్టాను అందుకున్నారు. ఈ సందర్భంగా గూడూరు పాఠశాల ఉపాద్యయులు బషీర్ కు అభినందనలు తెలియజేశారు. ఉస్మానియా యూనిర్సిటి ప్రాచ్యకళాశాల విభాగం డీన్ పర్యవేక్షకులు డా సిల్మానాయక్ ఆద్వర్యంలో తెలంగాణ ముస్లీంల అర్థిక, సమాజిక, రాజకీయ, పేదరికం, తదితర ముస్లీం వాదాన్ని బలపరిచే కథలను పరిశోదనకి ఈ డాక్టరేట్ లబించడం జరిగిందని బషీర్ తెలిపారు. ఈ సందర్బంగా పాఠశాల ప్రధానోపాద్యాయులు కిషన్ మాట్లాడుతు కష్టే ఫలి అన్నది బషీర్ సార్ నిరూపించారని ఇది తోటి ఉపాద్యాయులుకు సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సమాజంపై అవగాహ పెరగడానికి బషీర్ రాసిన కథలు సమాజ చైతన్యానికి ముఖ్యంగా ముస్లీం సొసైటీకి ప్రయోజనకరంగా ఉంగటుందన్నారు. ఈ సందర్భంగా బషీర్ సార్ మాట్లాడుతు ఈ గౌరవం బాద్యతలను పెంచిందని ఇదేస్ఫూర్తితో తనవంతు సమాజానికి సేవలు చేస్తానని మార్గదర్శకంగా ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా ఈ పరిశోదదనకు సహకరించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం అచార్యులు డా కశీం, శ్రీమతి రాజరత్నం, శ్రీనివాస్, తోటి ఉపాద్యాయులు అయూబ్, మృణాళిని, లకు దన్యవాదాలు తెలిపారు.




**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 19, ప్రభాతవార్త:**
68813 టీం ఆధ్వర్యంలో మంగళవారం ఇబ్రహీంపట్నం ప్రభుత్వం బాలికల పాఠశాలలో టీం సభ్యులు గుర్రం ఇంద్రసేనా రెడ్డి, డాక్టర్ వరకాల పరమేష్, రాజు, చంద్రశేఖర్‌లు జాతీయ నాయకులు చిత్ర పటాలను అందజేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు లావణ్య, పాఠశాల సిబ్బంధి పాల్గొన్నారు.

## బోపున్నారం గ్రామంలో పోలీస్ కళాబృందం

-గ్రామస్థులకు నేరాలపై అవగాహన కల్పించిన ఎస్సై ఆనంద్‌కుమార్



బోపున్నారం గ్రామంలో గ్రామస్థులతో పోలీస్ కళాబృందం కార్యక్రమంలో మాట్లాడుతున్న స్థానిక ఎస్సై అనంద్‌కుమార్,

**బంట్వారం, డిసెంబరు 19 ప్రభాతవార్త;**

మండల పరిధిలోని బోపున్నారం గ్రామంలో జిల్లా ఎస్పీ కోటిరెడ్డి యొక్క ఆదేశా ుసారం పోలీస్ కళాబృందం తో గ్రామంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక ఎస్సై అనంద్ మాట్లాడుతూ యువత ఆన్‌లైన్ మోసాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎటువంటి ఆన్‌లైన్ మోసానికి గురైనట్లయితే 1930,కు కాల్ చేసి తెలిపాలన్నారు, యువత ఆన్‌లైన్ బెట్టింగ్ మరియు (పేకాట, లుడో)వంటి వాటిని ఆడి, వాటికి బానిసలుగా కావద్దన్నారు. దీని వల్లనే యువకులు అప్పులపాలై చేసిన అప్పులు కట్టలేక ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. దీని పట్ల యువకులు జాగ్రత్తగా ఉండాలని ఎవరైనా ఆన్‌లైన్ బెట్టింగ్ పాల్పడితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు ఇంకా వారిపై నిఘా ఉంటుందన్నారు అనంతరం పోలీస్ కళా బృందంచే అనేక అంశాల ు పాటలు ద్వారా పాడి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. మరియు స్థానిక యువకుడు అయిన డా.సలీం కూడా తన పాటల ద్వారా యువతకు మంచి సందేశం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచి ఎంపిపి మరియు గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు, స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## తడి,పొడి చెత్తను వేరు చేయాలి

-డపింగ్‌యార్డును పరిశీలించిన డీఎల్‌పీఓ అనిత




మోత్కుపల్లి గ్రామంలో డంపిగ్‌యార్డును పరిశీలిస్తున్న డీఎల్‌పీఓ అనిత

**కోట్‌పల్లి, డిసెంబరు 19, ప్రభాతవార్త :**

గ్రామంలో ఉన్న డపింగ్‌యార్డులో తడిచెత్త పొడిచెత్తను వేరు చేయాలని డీఎల్‌పీఓ అనిత అన్నారు. మంగళవారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో అమె ఆకస్మీకంగా తనఖీలో భాగంగా డపింగ్‌యార్డు, పార్కు స్థలాని అదే విధంగా గ్రామ పంచాయతీలో ఉన్న రికార్డులను మరియు పరిశీలించారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ. గ్రామంలో ఎప్పటికప్పుడు తడిచెత్త పోడిచెత్తను వేరు చేయాలన్నారు. పార్కులో ఉన్న పిచ్చి మొక్కలను తోలగించాలని పంచాయతీ కార్యదర్శికి తెలియజేశారు. మొక్కలు ఎండిపోకుండా నీరు పెట్టాలన్నారు. గ్రామంలో పారుశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అమె పేర్కోన్నారు, ఈకార్యక్రమంలో ఎంపీఓ ద్యానియెల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, కారబార్ అశోక్, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఎస్సీసెల్ నాయకులు



ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిసి అభినందిస్తున్న ఎస్సీ సెల్ మండల నాయకులు

**నందిగామ డిసెంబరు19, ప్రభాతవార్త :**

నందిగామ మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉమెన్ తాల అంతయ్య ఆధ్వర్యంలో మంగళవారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేకు పూలబోకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఎస్సీ సెల్ గౌరవాధ్యక్షుడు చినంతర గారి మల్లేష్, ఉపాధ్యక్షుడు మామిళ్లపల్లి శ్రీను, కార్యదర్శి పేట ప్రవిణ్, కమిటీ సభ్యులు, వానరాశి రవి, కొంగరి రమేష్, తదితరులు ఉన్నారు.

## సంఘీగూడను ప్రత్యేక గ్రామపంచాయతీగా గుర్తించాలి

-ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్న సర్పంచ్

**నందిగామ డిసెంబరు19, ప్రభాతవార్త :** పరిపాలన సౌలభ్యం కోసం మేకగూడ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ధర్మతండా, కోయిల్ భాయ్ తండా, సంఘిగూడ కలిపి సంఘీగూడను ప్రత్యేక గ్రామపంచాయతీగా గుర్తించాలని మేకగూడ సర్పంచ్ చింతలపల్లి పాండురంగారెడ్డి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు మొర పెట్టుకుంటున్నారు. మంగళవారం నందిగామ మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యేకు లిఖితపూర్వకంగా రాసిన ప్రతులను విడుదల చేశారు. గత 30 సంవత్సరాలుగా రాజేంద్రనగర్ డిపోకుచెందిన అఫ్జల్‌గంజ్ బస్సు నందిగామ మీదుగా మేకగూడకు ఆర్టీసీ బస్సు వచ్చేదని పేర్కొన్నారు. ఈ ఆర్టీసీ బస్సు వల్ల రైతులకు, ఉద్యోగస్థులకు విద్యార్థులకు, కార్మికులకు మహిళా గ్రూప్ సంఘాల వారికి అన్ని రకాల సౌకర్యం ఉండేదని చెప్పారు. నందిగామ మేకగూడ మధ్య 44వ జాతీయ రహదారిపై భారీకేట్లు వేసి 2020 నుండి బస్సు రాకుండా చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బస్సు రాకపోకలు నిలిచిపోవడంతో మేకగూడతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విచారం వ్యక్తం చేశారు. మా గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందులను సత్వరమే తొలగించి మాకు న్యాయం చేయాలని సర్పంచ్ ఎమ్మెల్యేకు లిఖిత పూర్వకంగా మొరపెట్టుకున్నారు.

## మైసమ్మగుట్టకాలనీలో కూలీ అదృశ్యం

**ఘట్‌కేసర్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:**

కూలీ పనికి వెళ్లి కనిపించకుండా పోయిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మహబూబ్‌నగర్ మద్దూర్‌కు చెందిన బుడగజంగం మాసప్ప (43) బతుకుదెరువు కోసం కుటుంసభ్యులతో కలిసి ఈనెల 10వ తేదీన ఘట్‌కేసర్ మున్సిపల్ మైసమ్మగుట్టకాలనీకి వచ్చాడు. ఈనెల 11న ఉదయం 7 గంటలకు కూలీ పనికి వెళ్తున్నాని చెప్పి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు అంతటా వెతికినా ఆచూకి లభించలేదు. మాసప్ప మతిస్థితిమితం సరిగి లేదని మద్యం తాగుతూ బానిస అయ్యాడని కుటుంబసభ్యులు తెలిపారు. ఈమేరకు అతని కూతురు కృష్ణవేణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఈవ్యక్తి ఆచూకి తెలిస్తే ఘట్‌కేసర్ పోలీసులకు సెల్ 8712662183, 8712662705కు సమాచారం ఇవ్వాలని ఘట్‌కేసర్ ఎస్ఐ శేఖర్ తెలిపారు.

## పకడ్బందీగా ఓటర్ నమోదు చేయాలి : తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్



బిఎల్‌ఓలకు శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఇన్స్‌ష్టక్టర్

**బంట్వారం, డిసెంబరు 19 ప్రభాతవార్త :**

ఓటర్ కార్డు నమోదు ప్రక్రియ ు పకడ్బందీగా చేయాలని తహశీల్దార్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం నాడు మండల పరిషత్ కార్యాలయంలో బిఎల్‌ఓలకు బిఎల్‌ఓలకు శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో 18, సంవత్సరాలు నిండిన పౌరులందరికీ ఓటరు జాబితాలో పేర్లు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించిన ఫారం నెంబర్ 6, నింపే నమోదు చేయించాలన్నారు. అదేవిధంగా ఇతర తొలగింపులకు సంబంధించినవి పరిశీలించి చేయాలన్నారు వలస వెళ్లినవారు మృతి చెందిన వారి పేర్లను తొలగించాలన్నారు. మరికొందరి ఇతర గ్రామాలకు వలస వెళ్ళే వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జనవరి నాటికి 18, సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క యువకులను ఓటర్ నమోదు చేసుకునేలా తెలియజేయాలన్నారు. ఇతర ఓటర్ జాబితాకు సంబంధించిన సవరణలు అధికారులు ఈ శిక్షణ శిబిరంలో సూచిస్తారని చెప్పారు అందుకని బిఎల్‌ఓలు జాబితాలను నమోదు ఫారాలను సేకరించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్‌ష్టక్టర్ నాగరాజు, మధుసూదన్‌రెడ్డి, నరసింహారెడ్డి, ఆర్ఐ విజయభాస్కర్, తులసి రామ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆ ఉద్యోగికి బదిలీ అన్నదేలేదు..!

**బషీరాబాద్ డిసెంబరు19, ప్రభాతవార్త :**



పోలీస్ శాఖలో పని చేస్తున్న ఓ ఉద్యోగికి 14 సంవత్సరాల నుండి బదిలీ అనే ఊసే లేకుండా పోయింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే వికారాబాద్ జిల్లా బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న ఉద్యోగి 14 సంవత్సరాల నుండి ఒకే స్టేషన్‌లో విధులు నిర్వహించటంతో తోటి ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. పైగా అదే మండలానికి చెందిన వ్యక్తి కావడంతో తోటి ఉద్యోగులలో ఈ విషయం పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఉన్నత అధికారులకు తెలిసిన బదిలీ చేయకపోవడం గమన్హారం..ఆ ఉద్యోగి ముందు ఎంతో మంది అధికారులు, తోటి ఉద్యోగులు బదిలీపై వెళ్లారు. కానీ నేటి వరకు కూడా ఆ ఉద్యోగికి బదిలీ అన్నాదే లేకుండా పోవడం వెనకాల బలమైన అధికారులు ఎవరు ఉంటా రని ఎవరికి అర్థం కావడం లేదు. ఈ పోలీసు స్టేషన్‌కు ఏ అధికారి వచ్చిన ఆయనకు వత్తాసు పలుకుతూ తోటి ఉద్యోగులపై చాడీలు చెప్తూ తాను మాత్రం ఇక్కడే ఉండి వచ్చిన అధికారులకు దొడ్డి దారిన దోచి పెడతాడని అందుకే ఆయన బదిలీకి అధికారులు సైతం శాసమెరా అంటరాని స్థానిక ఉద్యోగులలో ప్రగాఢా నమ్మకం .ఏది ఏమైనా హోంశాఖ నిబంధనలను ఉన్నత స్థాయి అధికారులు పట్టించు కోవటం లేదని తెలుస్తుంది. దీనిపై ఉన్న అధికారులు ఏ విధంగా స్పం దిస్తారో చూడాలి.

# ఆయా ఇంటికి అంగన్‌వాడీ బియ్యం

## -పౌష్టిక ఆహారం పక్కదారి



**బషీరాబాద్ డిసెంబరు19, ప్రభాతవార్త :**

అంగన్‌వాడీ పిల్లలకు ఆయనే ఒక అమ్మ..అలాంటి అమ్మ పిల్లల కడుపు కొట్టి తన కడుపు నింపుకోవడం కోసం అక్రమాలకు పాల్పడుతుందని గ్రామస్తులు పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా 5 సంవత్సరాలలోపు పిల్లలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందిస్తున్న బియ్య, కొడిగుడ్లు, ఇతర పౌష్టిక ఆహార పదార్థాలను ఆయా పక్కదారి పట్టిస్తుందని పిల్లల తల్లిదండ్రులు పేర్కొన్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్లితే బషీరాబాద్ మండల పరిధిలోని కంసాన్‌పల్లి (బి) గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో ఆయగా పని చేస్తున్న నాగమ్మ గత కొంత కాలంగా అక్రమాలకు పాల్పడుతుందని అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చిన సరుకులు అమ్ముకుంటుందని అన్నారు. పసి పిల్లలకు వండి పెట్టాల్సిన బియ్యం, కోడి గుడ్లు, ఇతర పౌష్టిక పదార్థాలను పిల్లలకు పెట్టకుండా పక్కదారిన పట్టిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అంగన్‌వాడీ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న టీచర్ గత ఏడు సంవత్సరాల క్రితం సస్పెండ్ అయ్యారు. అధికారులు అంగన్‌వాడీ బాధ్యతలు ఆయ్యాకు అప్పగించారు. నాటి నుండి నేటి వరకు ఇక్కడ టీచర్ లేకపోవడంతో ఆయా ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందంగా వ్యవహారం కొనసాగుతుందన్నారు. ఆయా అరాచకాలకు అడ్డుపడకుండా కొంతమంది నాయకుల ఇంటికి పలు, గుడ్లు, బియ్యం సరఫరా చేస్తున్నట్లు విశ్వసనియ సమాచారం. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆమెపై చర్యలు తీసుకొని పసి పిల్లలకు న్యాయం చేయాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

**ఐసిడిఎస్ అధికారి వివరణ :** ఆయా అక్రమాలకు పాల్పడుతున్న విషయం తమ దృష్టికి రాలేదని ఐసిడిఎస్ అధికారిణి జయశ్రీ పేర్కొన్నారు. దీనిపై విచారణ జరిపి ఆమెపై చర్యలు తీసుకుంటామని అధికారిణి తెలిపారు.

# డీడీఎన్ఎస్ అర్చకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

-దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



రాష్ట్ర దేవాదాయ శాఖమంత్రి కొండాసురేఖకు వినతిపత్రం అందిస్తున్న డీడీఎన్ఎస్ రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు

**కొడంగల్, డిసెంబర్ 19ప్రభాతవార్త**

దూప, దీప నైవేద్య అర్చకులు(డీడీఎన్ఎస్) సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ హమీ ఇచ్చినట్లు డీడీఎన్ఎస్ సంఘం రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు దౌల్తాబాద్ వాసుదేవ శర్మ, లోకూర్తి జయతీర్థాచారీలు తెలిపారు. దూప, దీప నైవేద్య అర్చకుల సమస్యలపై మంగళవారం హైద్రాబాద్‌లోని మంత్రి కార్యాలయంలో సంఘం అద్వర్యంలో వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రాష్ట్రంలోని ఆలయాల్లో దైప, దీప, నైవేద్య అర్చకులుగా విధులు నిర్వహిస్తు స్వామివారికి భక్తులకు అనుసంధానంగా నిలుస్తు ఆధ్యాత్మికతను పెంపొందిస్తున్న అర్చకుల సమస్యలను పరిష్కారించాలని మంత్రికి అందించిన వినతిపత్రంలో కోరారు. డీడీఎన్ఎస్ అర్చకులకు కనీస వేతనంతో ఉద్యోగ భద్రత కల్పిస్తూ హెల్త్‌కార్డులు అందించాలని అన్నారు. అర్చక వెల్ఫేర్ ఫండ్ గ్రాంట్ డీడీఎన్ఎస్ అర్చకులకు వర్తింపజేయాలని, అర్చక కుటుంబ సభ్యులకు డబుల్‌బెడ్ రూం లేదా స్వంత స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణం చేపట్టేందుకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. అర్చకులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు అందిస్తు పెద్ద దేవాలయాల్లో ఉచిత దర్శనం అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పెండింగ్ వేతనాలు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని, సమయానుసారంగా క్రమం తప్పకుండా ప్రతినెల వేతనాలు చెల్లించేందుకు కృషి చేయాలని అర్చకుల అభివృద్ధికి తోడ్పాటునందించాలని మంత్రి కొండా సురేఖకు అందించిన వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన మంత్రి డీడీఎన్ఎస్ అర్చకుల సమస్యలపై త్వరలోనే సీఎం దృష్టికి తీసుకువెళ్ళి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డీడీఎన్ఎస్ సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

## సిఎం రెవంత్‌రెడ్డిని కలిసిన జంగారెడ్డి



సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపి జెడ్పిమాజీ ఫ్లోర్‌లీడర్ ఏనుగు జంగారెడ్డి

**కందుకూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికాంలోకి వచ్చి ముఖ్య మంత్రిగా ఎనుముల రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన సందంగా జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్‌లీడర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ సభ్యులు ఏనుగు జంగారెడ్డి సిఎం ను కలిసి దన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జంగారెడ్డి మాట్లాడుతు ప్రత్యేక తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ద్వారానే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని తెలంగాణ ప్రజలు నమ్మి కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టారని ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. గ్రామీణ స్తాయిలో ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి రేవంత్‌రెడ్డి రాష్ట్ర ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టడం తెలంగాణ రాష్టానికి శుభ పరినామన్నారు. గత పాలకుల అరాచకాలకు చరమగీతం పాడినట్లయిందని పేర్కోన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హమీలో బాగంగా ఇచ్చిన అరు గ్యారంటీలను అమలు చేస్తుందని ఇప్పటికే రెండు గ్యారంటీలు అమలు జరుగుతున్నాయని త్వరలో అన్ని గ్యారంటీలు అమలు చేయడం జరుగుతుందని ప్రజల ఇందిరమ్మ రాజ్యాన్ని అందిచడం జరుగుతుందని జంగారెడ్డి పేర్కోన్నారు.

## నూతన మత్స్య సహకార సంఘం ఎన్నిక

**బొంరాస్‌పేట్, డిసెంబర్19, ప్రభాతవార్త ః**

బొంరాస్‌పేట్ మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం నూతన మత్స్య సహకార సంఘం ఎన్నిక నిర్వహించడం జరిగిందనిఅధ్యక్షులు బంటు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్యదర్శి రవీందర్ ఆధ్వర్యంలో ఎలక్షన్ ఆఫీసర్ మమమూద్ ఆలీ నూతన కమిటీ ఎన్నికను నిర్వహించారు. రిజిస్ట్రేషన్ అయనటువంటి మత్స్య సహకార సంఘం నుండి అధ్యక్షులుగా బంటు శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా నెర్లపల్లి శ్రీను, కార్యదర్శిగా నర్సిలును, సభ్యులుగా లాలూ, నర్సిములు, రాంచెన్నయ్య, రాములు, శ్రీను, బాల్‌రాజ్, కేశవులు, ఎల్లప్ప, వెంకటయ్యను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.



.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు.

### బాధిత కుటుంబానికి ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి ఆర్థిక సహాయం

**పెద్దేముల్, డిసెంబరు 19, ప్రభాతవార్త:**

భాధిత కుటుంబానికి పెద్దేముల్ ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మెన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. పెద్దేముల్ గ్రామానికి చెందిన కమలపురం శివప్ప మృతిచెందడంతో ద్యావరి విష్ణు అన్న యువసేన సభ్యుల ద్వారా భాధిత కుటుంబానికి రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ద్యావరి విష్ణు అన్న యువసేన సభ్యులు బోయిని నర్సిములు, పర్యాద రవికిరణ్, గోవింద్, శివ, పవన్ తదితరులు మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి అండగా నిలవడం అభినందనీయమని అన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం మానవ ధర్మమని, అందుకు నిదర్శనం ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి అని కొనియాడారు.

## విశ్వకర్మ సేవా సంఘం కమిటీ ఎన్నిక

**దౌల్తాబాద్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:**

వికరాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల విశ్వకర్మ సేవా సంఘం కమిటీని మంగళవారం కొడంగల్ నియోజకవర్గ విశ్వకర్మ సేవా సంఘం కమిటీ అధ్యక్షుడు బ్రహ్మయ్య అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా వడ్ల వెంకట్‌రాములు ఉపాధ్యక్షులుగా కె.అశోక్ చారి, ప్రధాన కార్యదర్శిగా వడ్ల అశోక్‌చారి, కోశాధికారిగా వడ్ల వెంకటేష్, ముఖ్య సలహాదారులుగా వడ్ల శ్రీనివాస్, వడ్ల నరసింహాచారిలను, సహాయ కార్యదర్శిగా నరేష్ చారిలను ఏకగ్రావంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా విశ్వకర్మ ఫెడరేషన్ రాష్ట్ర ఇంచార్జ్ శ్రీనివాస్ చారి, జిల్లా ఉమెన్స్ అధ్యక్షురాలు కవిత గోపాల్‌చారి, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ..నూతనంగా ఎన్నుకున్న కమిటీ విశ్వకర్మల అభివృద్ధికి కృషి చేయాలని, మండల విశ్వకర్మలంతా ఐక్యమత్యంతో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ విశ్వకర్మ సేవా సంఘం యూత్ ప్రెసిడెంట్ రాజేష్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాఘవేంద్ర చారి, అధికార ప్రతినిధి రవీంద్ర చారి మరియు మండల విశ్వకర్మలు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం



గ్రామాలలో ప్రచారం నిర్వహిస్తున్న సిబ్బంది

**బొంరాస్‌పేట్, డిసెంబర్19, ప్రభాతవార్త ః** నిర్మాణ్ పౌండేషన్, మా శారద ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఈ నెల 22 తేది శుక్రవారం బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గర నిర్వహించడం జరుగుతుందని సిబ్బంది శివ తెలిపారు. అనుభవజ్ఞులైన వైద్యులచే ఈ క్రింది వైద్యసేవలు ఉచితంగా అందించడం జరుగుతుందని వారు తెలిపారు. జనరల్ సర్జరీ, పిడియాట్రిక్స్, సర్జికల్ ఆంకాలజీ, జనరల్‌మెడిసిన్, ఆర్థోపెడిక్, డెంటల్, గైనకాలజీ, యూరాలజీ, సైక్రియాటిక్, బిపి, షుగర్, మొదలైన పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతుందని, మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నవనీత, వెంకటమ్మ, ఫర్టిలైజర్ మండల అధ్యక్షులు ఆంజనేయులు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలకు నీరు పెట్టాలి

-ఎంపీడీఓ లక్ష్మినారాయణ



మోత్కుపల్లి గ్రామంలో వన నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలిస్తున్న ఎంపీడీఓ లక్ష్మినారాయణ

**కోట్‌పల్లి, డిసెంబరు 19, ప్రభాతవార్త;**

పల్లె ప్రకృతి వనంలో ఉన్న మొక్కలకు నీరు పెట్టాలని ఎంపీడీఓ లక్ష్మినారాయణ అన్నారు. మంగళవారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో అయన పర్యాటించి మొక్కలను పరిశీలించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. మొక్కలకు ఎప్పటికప్పుడు నీరు అందిస్తే మొక్కలు వేపుగా పెరుగుతాయన్నారు. వర్షం కాలంలో చెట్లు వచ్చే విధంగా చూస్తామన్నారు. మొత్తం 5000, మొక్కలు ఉన్నాయని ఇందులో కానుగ, మంకెన్, మొక్కలు ఉన్నాయన్నారు. మొక్కలు ఎండిపోకుండా నీరు అందిచాలని అయన పేర్కోన్నారు, ఈకార్యక్రమంలో ఉపాధిహమి టెక్నికల్ అసిస్టెంట్ లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, కారబార్ అశోక్, వన సేవకుడు బందయ్య, తదితరులు ఉన్నారు.

## శిక్షణ తరగతులలో బీఎల్‌ఓల నిర్లక్ష్యం



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్‌డిఓ వెంకటమాదవరావు

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 19, (ప్రభాతవార్త):**

ఎన్నికల కమిషన్ అదేశాల మేరకు జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో మంగళవారం బీఎల్‌ఓలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొనాల్సిన పంచాయితీ కార్యదర్శులు కొంతమంది ఆలస్యంగ రాగ మరి కొంతమంది గైరాజరు అయ్యారు. దీంతో ఆర్‌డిఓ వెంకటమాదరావు సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషన్ అధికారుల సూచనల మేరకు మండల కేంద్రంలో ఎన్నికల నియమావళిపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తే సంబంధిత బీఎల్‌ఓలు సమాయానికి రాకపోవడంపై ఆయన సంబంధిత ఉన్నతాధికారులకు నివేదికలందించనున్నట్లు ఆయన పెర్కోన్నారు. ఈ సమావేశంలో ఉప తహసీల్దారు అర్షత్, ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న విద్యార్థుల గణిత మేళా




గణితమేళాలో ప్రతిభ కనమర్చిన విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న హెచ్ఎం

**కొడంగల్, డిసెంబర్ 19ప్రభాతవార్త**

కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలోని పాతకొడంగల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన గణిత మేళా గ్రామస్థులను ఎంతగానో ఆకట్టుకుంది. మంగళవారం పాఠశాలలో నిర్వహించిన గణితమేళాలో భాగంగా విద్యార్థులకు గణిత పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన మేళా చిత్రపటాలు అందరిని అకట్టుకున్నాయి. అనంతరం గణిత మేళాలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇల్లూరి క్రాంతికుమార్, ఉపాధ్యాయురాలు సంధ్యలు బహుమతులు అందించారు. కార్యక్రమంలో విద్యార్థులతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ చెక్కుల పంపిణీ

**కీసర, డిసెంబర్ 19, ప్రభాతవార్త:**

కీసర మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రజాప్రతినిధులు మంగళవారం కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ చెక్కులను పంపిణీ చేశారు. కీసర మండలం, దమ్మాయిగూడ, నాగారం మున్సిపాలిటీలకు చెందిన 35 మంది కెఎల్, ఎస్ఎం లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. మేడ్చల్ జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, మేడ్చల్ శాసనసభ్యులు-మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ పథకాల లబ్దిదారుకలు రూ. 1,00,116ల చొప్పున చెక్కులను వారు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కీసర ఎంపిపి మల్లారపు ఇందిరాగౌడ్, గోధుమకుంట సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డితో పాటు ఆయా మున్సిపాలిటీల, గ్రామాల ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



కీసర ఎంపిడిఓ కార్యాలయంలో లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, ఎమ్మెల్యే మల్లారెడ్డి